TGTEL/25/A0827

# ప్రజా దివాన్

తెలుగు దినపత్రిక

prajadivvs57@gmail.com

**విలేఖరులు కావలెను**

అసలైన అక్షర జ్ఞానాన్ని తెలియజేస్తూ ... విలువలతో కూడిన జీవన శైలిలో ప్రేరణ కలిగించే విషయాలపై అవగాహన కలిగిస్తూ ... ప్రజల సాధకబాధకాల్లో మమేకమై పరిష్కార మార్గాలపై ప్రేరణ కలిగించాలి అనుకుంటున్నారా.. ? బాధ్యతయుతమైన జర్నలిజంలో రాణించాలనుకుంటున్నారా ... ? అయితే రండి ... అక్షరాన్ని అనుకున్న విధంగా రాద్దాం..

సెల్ : 9440060406

నియోజకవర్గ ఇంచార్జ్‌లు, జిల్లా స్టాఫర్‌లు మండల రిపోర్టల్‌లు కావలెను...

సంపుటి : 3 సంచిక : 160 | గురువారం 04-06-2026 | ఎడిటర్: ఎస్ ఎన్ డి మౌనిక రవికుమార్ | పేజీలు : 8 వెల 3 /-
























TGTEL/25/A0827

# ప్రజా దివాన్
తెలుగు దినపత్రిక

prajadivvs57@gmail.com

సంపుటి : 3 సంచిక : 160 | గురువారం 04-06-2026 | ఎడిటర్: ఎస్ ఎన్ డి మౌనిక రవికుమార్ | పేజీలు : 8 వెల 3 /-

విలేఖరులు కావలెను

అసలైన అక్షర జ్ఞానాన్ని తెలియజేస్తూ ... విలువలతో కూడిన జీవన శైలిలో ప్రేరణ కలిగించే విషయాలపై అవగాహన కలిగిస్తూ ... ప్రజల సాధకబాధకాల్లో మమేకమై పరిష్కార మార్గాలపై ప్రేరణ కలిగించాలి అనుకుంటున్నారా.. ? బాధ్యతయుతమైన జర్నలిజంలో రాణించాలనుకుంటున్నారా ... ? అయితే రండి ... అక్షరాన్ని అనుకున్న విధంగా రాద్దాం..

సెల్ : 9440060406

నియోజకవర్గ ఇంచార్జ్‌లు, జిల్లా స్టాఫర్‌లు మండల రిపోర్టల్‌లు కావలెను...

# దక్షిణాఫ్రికా ఉపాధ్యక్షుడితో సీఎం రేవంత్‌రెడ్డి భేటీ..

## పెట్టుబడులపై చర్చ



- దక్షిణాఫ్రికా ఉపాధ్యక్షుడు పాల్ మషాటిలేతో సీఎం రేవంత్ భేటీ.
- విద్య, నైపుణ్యాభివృద్ధి, పెట్టుబడులపై చర్చలు.
- తెలంగాణలో పెట్టుబడులు పెట్టాలని దక్షిణాఫ్రికా బృందానికి ఆహ్వానం.
- "తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్-2026"కు ఆహ్వానించిన సీఎం.
- పెద్ద సంఖ్యలో ప్రతినిధులు వస్తారని మషాటిలే హామీ.
- జర్మనీ తురింగియా రాష్ట్రంతో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది.
- శాస్త్ర సాంకేతిక, స్టార్టప్, నైపుణ్యాభివృద్ధి రంగాల్లో సహకారం.

హైదరాబాద్: భారత్‌లో పర్యటిస్తున్న దక్షిణాఫ్రికా ఉపాధ్యక్షుడు పాల్ మషాటిలే నేతృత్వంలోని ఉన్నత స్థాయి ప్రతినిధి బృందంతో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి (=వఝుత్ప్ర =వసఎ) భేటీ అయ్యారు. విద్య, నైపుణ్యాభివృద్ధి, మెడికల్ టూరిజం, పరిశ్రమలు, పెట్టుబడులు వంటి పలు రంగాల్లో పరస్పర సహకారాన్ని మరింత విస్తరించుకోవడంపై ఇరు పక్షాలు చర్చించాయి. తెలంగాణ, ముఖ్యంగా హైదరాబాద్ ప్రత్యేకతలను దక్షిణాఫ్రికా ప్రతినిధులకు సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. అత్యాధునిక రంగాలకు అవసరమైన నైపుణ్య మానవ వనరులను తయారు చేసి ప్రపంచానికి అందించే కేంద్రంగా హైదరాబాద్ అభివృద్ధి చెందిందని సీఎం తెలిపారు. తెలంగాణలో పెట్టుబడులు పెట్టాలని దక్షిణాఫ్రికా బృందాన్ని కోరారు. హైదరాబాద్‌ను ప్రపంచ స్థాయి మెడికల్ టూరిజం కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని, ఈ రంగంలో దక్షిణాఫ్రికా కలిసి పనిచేసే అవకాశాలను పరిశీలించాలని సీఎం సూచించారు. ఈ ఏడాది డిసెంబర్‌లో నిర్వహించనున్న "తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్-2026"లో పాల్గొనాలని దక్షిణాఫ్రికా ఉపాధ్యక్షుడు పాల్ మషాటిలేతో పాటు అక్కడి పారిశ్రామికవేత్తలు, వ్యాపారవేత్తలను సీఎం ఆహ్వానించారు.

2లో..



## కర్ణాటక కొత్త ముఖ్యమంత్రిగా డీకే శివకుమార్ ప్రమాణస్వీకారం

- కర్ణాటక సీఎంగా డీకే శివకుమార్ ప్రమాణస్వీకారం.
- గవర్నర్ థావర్‌చంద్ గహ్లోత్ ప్రమాణం చేయించారు.
- బెంగళూరులోని గ్లాస్‌హౌస్‌లో కార్యక్రమం జరిగింది.
- రాజ్యాంగ మినీబుక్‌ను చేతబట్టి ప్రమాణం చేశారు.
- జి. పరమేశ్వర ఉపముఖ్యమంత్రిగా ప్రమాణం చేశారు.
- మరో 12 మంది మంత్రులుగా బాధ్యతలు స్వీకరించారు.
- ఖర్గే, రాహుల్ గాంధీ సహా పలువురు కాంగ్రెస్ నేతలు హాజరు.

2లో

## మేలో రికార్డు స్థాయిలో 1.21 కోట్ల శ్రీవారి లడ్డూల విక్రయం



2లో






## సవరించిన భూముల మార్కెట్ విలువలు అమల్లోకి:



- రేపట్నుంచి అమల్లోకి సవరించిన భూముల మార్కెట్ విలువలు: పొంగులేటి
- మార్కెట్ పరిస్థితులు, క్షేత్రస్థాయి అధ్యయనం ఆధారంగా సవరణలు.
- 144 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల పరిధిలో సమీక్ష నిర్వహణ.
- ఓఆర్ఆర్, ఆర్ఆర్ఆర్, అభివృద్ధి, డిమాండ్‌ను ప్రమాణాలుగా తీసుకున్నట్లు వెల్లడి.
- వ్యవసాయ భూములు, ప్లాట్లు, ఫ్లాట్లకు కొత్త కనీస రేట్ల ఖరారు.
- ప్రజలకు ఇబ్బందులు లేకుండా పారదర్శకంగా సవరణలు చేపట్టినట్లు మంత్రి వ్యాఖ్య.

2లో

## తెలంగాణ భూమిపుత్రులే పోటీ చేస్తామంటే




అమరావతి: పొట్టి శ్రీరాములు త్యాగం వల్లనే భాషా ప్రయుక్త రాష్ట్రాలు ఏర్పడ్డాయని.. అలాంటి మహానాయకులను కులచట్రాల్లో బిగించడం రాజకీయాల్లో అలవాటుగా మారిందని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. అమరావతిలో పర్యటించిన ఆయన.. అక్కడి 58 అడుగుల అమరజీవి పొట్టి శ్రీరాములు కాంస్య విగ్రహాన్ని సందర్శించి నివాళులర్పించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు.

"తెలంగాణలో ఇంకా తెలంగాణ భావోద్వేగం ఉంది. ఏపీలో అలాంటి భావోద్వేగం లేదు. ప్రత్యేక రాష్ట్రం తెచ్చిన మహానుభావుడిని కులానికి పరిమితం చేశారు. వైకాపా అధికారంలోకి వచ్చాక కులదూషణ పెరిగింది.

2లో..

## నేను చెప్పినవన్నీ తప్పు అని నిరూపిస్తే..

### రాజకీయాలు వదిలేస్తా: కేటీఆర్



మిగతాది 2లో

# సంపాదకీయం

## రాజకీయం సరే, ఆర్థికం మాటేమిటి?

'ఆడుతూ ఉన్నప్పుడే మీరు గెలుస్తారు. మీరు ఆడకపోతే గెలుపెలా వస్తుంది?' అని ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఇటీవల చిన్నపిల్లలతో మాట్లాడుతూ అన్నారు. 1987లో భారతీయ జనతా పార్టీలో చేరినప్పటి నుంచీ నరేంద్రమోదీ రాజకీయాల్లో ఆడుతూనే ఉన్నారు. వచ్చే ఏడాది ఈ రాజకీయ క్రీడలో నాలుగు దశాబ్దాలు పూర్తి చేసుకోనున్న మోదీకి ఇప్పటి వరకూ చెప్పుకోదగ్గ ఓటమి వాటిల్లలేదు. 1987లో బీజేపీ గుజరాత్ ప్రధాన కార్యదర్శిగా ఆయనకు అహ్మదాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ బాధ్యతలు అప్పజెప్పినప్పుడు తొలిసారి తన పార్టీకి ఆ నగర పాలనా సంస్థను కైవసం చేయడంలో సఫలమయ్యారు. అప్పటి నుంచీ ఆయన వెనక్కు తిరిగి చూడనే లేదు. కార్పొరేషన్ గెలుపుతో గుజరాత్‌లో ప్రారంభమయిన ఆయన విజయ ప్రస్థానం రాష్ట్రంలో బీజేపీని అధికారంలో తెచ్చి, తర్వాత స్వయంగా తానే ముఖ్యమంత్రిగా అధికారం చేపట్టి, 12 సంవత్సరాలు తిరుగులేని పాలన చేపట్టేంతవరకూ సాగింది. అంతటితో ఆగకుండా మోదీ 2014లో ఏకంగా దేశ ప్రధాని బాధ్యతలు చేపట్టారు. కేంద్రంలోనూ నిరాఘాటంగా గత 12 సంవత్సరాలుగా ఆ అత్యున్నత పదవిలో కొనసాగుతున్నారు. 1987లో మోదీ ప్రత్యక్ష రాజకీయాల్లో ప్రవేశించేనాటికి కాంగ్రెస్ కేంద్రంలోనూ, 15 రాష్ట్రాల్లోనూ అధికారంలో ఉండేది. ఇటీవల పశ్చిమ బెంగాల్‌లో గెలుపుతో మోదీ సారథ్యంలో బీజేపీ, దాని మిత్రపక్షాలు 21 రాష్ట్రాల్లో అధికారం సాధించినట్లయింది. ఒక రకంగా మోదీ ఇప్పుడు రాజకీయ జీవితపు మహోన్నత దశలో ఉన్నారు. ఒకవైపు 12 సంవత్సరాల తన పాలన విజయోత్సవాలకు సన్నాహాలు చేస్తూనే మరోవైపు పార్టీలోనూ, ప్రభుత్వంలోనూ భారీ మార్పులకు ఆయన సిద్ధమవుతున్నారు. తన తదుపరి రాజకీయ క్రీడకు ఆయన రంగం సిద్ధం చేస్తున్నారు.

'గెలుపు క్రీడ మాత్రమే కాదు, అది పులిపై స్వారీ చేయడం లాంటిది' కూడా అని రాజనీతిజ్ఞులు అభివర్ణిస్తుంటారు. ఒక్కసారి దానిపై నుంచి దిగితే అదే మనను స్వాహా చేస్తుంది. 'ప్రజాస్వామ్యం అంటే ఎన్నికల్లో విజయం సాధించడం మాత్రమే కాదు' అని అంబేద్కర్ ఎప్పుడో చెప్పారు. రాజకీయాల్లో మోదీ ప్రభుత్వానికి తిరుగు లేకపోయినా, భారత ఆర్థిక పరిస్థితి మాత్రం ఆందోళనకరంగా ఉన్నది. జీడీపీ పెరుగుదల క్రమంగా తగ్గుతోందని, సగటు ద్రవ్యోల్బణం రెట్టింపు అవుతోందని, అభివృద్ధి వేగం మందకొడిగా సాగుతోందని ఆర్థికవేత్తలు చెబుతున్నారు. మే నెలలో ఆర్థిక మంత్రిత్వశాఖ రూపొందించిన నెలవారీ సమీక్ష అంతర్జాతీయ పరిణామాలు భారతదేశ ఆర్థిక పరిస్థితులపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని స్పష్టం చేసింది. రూపాయి విలువ రోజురోజుకూ పడిపోతోంది. క్రూడాయిల్ దిగుమతి బిల్లులు పెరుగుతున్నాయి. ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల ఫలితాల తర్వాత మే 15 నుంచి పెట్రోల్, డీజిల్ ధరలు నాలుగుసార్లు పెరిగాయి. వరుసగా రెండో వారం భారత విదేశీమారక ద్రవ్య నిల్వలు పడిపోవడం స్పష్టంగా కనిపిస్తోంది. దేశంలో ప్రైవేట్ పెట్టుబడులు కూడా తగ్గిపోతున్నాయని మాజీ ఆర్థిక సలహాదారు అరవింద్ సుబ్రహ్మణ్యం వంటి ఆర్థికవేత్తలు, నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ ఫైనాన్స్ అండ్ పాలసీ ప్రతినిధులు హెచ్చరిస్తున్నారు. జపాన్‌ను అధిగమించి నాల్గవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ ఆవిర్భవించిందని మే 2025లో నీతీ ఆయోగ్ సీఈఓ బీవీఆర్ సుబ్రహ్మణ్యం ప్రకటించారు. కానీ అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ తాజాగా విడుదల చేసిన వరల్డ్ ఎకనమిక్ అవుట్ లుక్ ప్రకారం భారతదేశం ఆరవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థకు పడిపోయింది. ఈ విషయం ఎలా ఉన్నప్పటికీ గణాంక వివరాలతో సంబంధం లేకుండా దేశంలో తలసరి ఆదాయం అతి తక్కువస్థాయిలో ఉన్నదని అందరికీ తెలుసు. 1991 నుంచి చైనాలో తలసరి ఆదాయం 38సార్లు పెరిగితే.. మన దేశంలో కేవలం 8సార్లే పెరిగిందని ఆర్థికవేత్తలు చెబుతున్నారు. ప్రధాని మోదీ స్వయంగా పొదుపు చర్యలు పాటించాలని ప్రజలకు విజ్ఞప్తి చేయడమే పరిస్థితి తీవ్రతను తెలుపుతోంది. ప్రభుత్వం ఎప్పటికప్పుడు స్వల్పకాలిక చర్యలు తీసుకుంటోంది కానీ, దీర్ఘకాలిక చర్యలు చేపట్టడం లేదని ఆర్థికవేత్తలు అంటున్నారు. దీర్ఘకాలిక చర్యలు అంటే ఏమిటి? సంస్కరణలను మరింత వేగవంతం చేయడమా? విదేశీ పెట్టుబడులు మరింత స్వేచ్ఛగా ప్రవేశించేందుకు వీలు కల్పించడమా అన్న చర్చలు జరుగుతున్నాయి. మోదీ ఈ దిశగా ఏ చర్యలు తీసుకుంటున్నారో ఎవరికీ స్పష్టత లేదు. దేశ ఆర్థిక పరిస్థితిపై నీతీ ఆయోగ్ వంటి సంస్థలు కూడా పారదర్శకంగా నివేదికలు ప్రకటించడం లేదు. ఇలాంటి సంస్థలు అభివృద్ధిని గోరంతలు కొండంతలు చేసేందుకే తహతహలాడుతుంటాయి. ప్రభుత్వానికి వాస్తవ పరిస్థితిని చెప్పేందుకు అవి ప్రయత్నించడం మానేసి చాలా కాలమైంది. మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణలో భాగంగా మంత్రుల తలలు మారిస్తే మాత్రం పరిస్థితి మెరుగవుతుందా?

రెండవది, ఎన్నికల్లో విజయం సాధించలేకపోతోన్న ప్రతిపక్షాలు.. వ్యవస్థలు నిర్వీర్యమవుతున్నాయన్న అభిప్రాయాన్ని ప్రజల్లో కల్పించడంలో విజయవంతమయినట్లే కనిపిస్తున్నాయి. ఎన్నికల కమిషన్, సీబీఐ, ఈడీ, ఐటీ, సీవీసీ, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ వంటి సంస్థల పనితీరుపై మాత్రమే కాదు, సుప్రీంకోర్టు ఇస్తున్న తీర్పులపై కూడా అనుమానం కలిగించేందుకు ఆస్కారం కలిగిస్తున్నాయి. విచిత్రమేమంటే ఎన్నికలు సవ్యంగా జరిగినా ఎన్నికల కమిషన్ విశ్వసనీయత ప్రశ్నార్థకమవుతోంది. సీబీఐ, ఈడీ, ఐటీ వంటి సంస్థలను రాజకీయ ప్రత్యర్థులపై ఎడాపెడా ప్రయోగించడం వల్ల అవి నిజంగా పనిచేసినా వాటిపై నమ్మకం కలగడం లేదు. సుప్రీంకోర్టుకూ, ప్రభుత్వానికీ మధ్య ఉండాల్సిన హద్దులు చెరిగిపోతున్నాయా అన్న అనుమానం కలిగే విధంగా న్యాయమూర్తులు వ్యవహరిస్తున్నారు. చివరకు విద్యార్థులకు పరీక్షలు కూడా సరిగా నిర్వహించలేని దుస్థితి ఈ దేశంలో నెలకొన్నదని నీట్ ప్రశ్నపత్రాలు మరోసారి లీక్ కావడంతో తేలింది. ఈ పరిస్థితులపై కాక్రోచ్ జనతా పార్టీ పేరిట సోషల్ మీడియాలో ఇచ్చిన పిలుపునకు ఈ దేశ యువత కనీవినీ ఎరుగని రీతిలో ప్రతిస్పందించిన తీరు ఎక్కడో నిప్పు రగులుతోందన్న భావనను కలిగిస్తోంది.

# నేను చెప్పినవన్నీ తప్పు అని నిరూపిస్తే..

మొదటిపేజీ తరువాయి

కాంగ్రెస్ ప్రభుత్వమే తెలంగాణ ఇచ్చినప్పటికీ.. ఇవ్వక తప్పని పరిస్థితి సృష్టించింది కేసీఆర్‌యేనని వెల్లడించారు.

"2014లో తెలంగాణలో సాగుభూమి విస్తీర్ణం 1.50 కోట్ల ఎకరాలు మాత్రమే. 2023లో బీఆర్ఎస్ ప్రభుత్వం దిగిపోయేనాటికి సాగు భూమి విస్తీర్ణం 2.29 కోట్ల ఎకరాలకు చేరింది. దశాబ్ద కాలంలో సుసంపన్నమైన తెలంగాణను ఆవిష్కరించాం. రాష్ట్రాన్ని పరిపాలించే నాయకత్వ పటిమ మీకుందా? అని ఆనాడు కొందరు అన్నారు. మాకు కూడా కేసీఆర్‌లాంటి పాలకుడు కావాలని అనుకునేలా పదేళ్ల పాలన సాగింది. దేశానికి అన్నం పెట్టే స్థాయికి తెలంగాణ ఎదిగింది. వ్యవసాయానికి ఉచితంగా 24 గంటలు కరెంట్ ఇచ్చిన ఏకైక రాష్ట్రం తెలంగాణ. ఎన్నికల అజెండాలో లేకున్నా రైతుకు పెట్టుబడి సాయం చేసే రైతు బంధు తీసుకొచ్చాం. తలసరి ఆదాయంలో రాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలిపాం. నేను చెప్పినవన్నీ తప్పు అని నిరూపిస్తే.. శాశ్వతంగా రాజకీయాలను వదిలేస్తా.

నాలుగు కోట్ల ప్రజలు మా కుటుంబమే అని భావించి పాలించాం. ఇప్పుడు తెలంగాణ వ్యతిరేకులు పదవిలో కూర్చోవడమే బాధాకరంగా ఉంది. తెలంగాణ ఉద్యమకారులపైకి తుపాకీ పట్టిన వ్యక్తి పదవిలో ఉండటం బాధగా ఉంది. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైంది" అని కేటీఆర్ విమర్శించారు.

### పవన్ నుంచి పాఠాలు నేర్చుకోవాల్సిన అవసరం లేదు

జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్‌ను తెలంగాణలో ప్రజలే అడ్డుకున్నారని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. తెలంగాణ ఏర్పడితే అన్నం తినని వ్యక్తి.. రాష్ట్ర అవతరణ రోజు సభ ఎందుకు పెట్టారని ప్రశ్నించారు. తెలంగాణలో జనసేన కొత్తగా పోటీ చేసేదేముందన్నారు. "ప్రాంతీయవాదం.. ఉగ్రవాదం కంటే ప్రమాదకరమని పవన్ అన్నారు. పొట్టి శ్రీరాములు ఆంధ్రరాష్ట్రం కోసం ప్రాణాలు అర్పించారు. దాన్ని తప్పు పడతారా?" అని ప్రశ్నించారు. జాతీయవాదం గురించి పవన్ వద్ద పాఠాలు నేర్చుకోవాల్సిన అవసరం తమకు లేదన్నారు.

# సవరించిన భూముల మార్కెట్ విలువలు అమల్లోకి:

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: తెలంగాణలో సవరించిన భూముల మార్కెట్ విలువలు రేపటి నుంచి అమల్లోకి వస్తాయని రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. భూముల విలువల సవరణ శాస్త్రీయంగా, హేతుబద్ధంగా చేపట్టామన్నారు. క్షేత్రస్థాయి అధ్యయనం, మార్కెట్ పరిస్థితుల మేరకు కొత్త విలువలు ఉన్నాయన్నారు. నిపుణుల సూచనలు, అధికారుల సలహాలతో నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. ప్రాంతాలవారీగా మార్కెట్ ధరలు, రిజిస్ట్రేషన్లు పరిశీలించామన్నారు.

"భూలావాదేవీల్లో సమస్య పరిష్కారానికి రాష్ట్రవ్యాప్తంగా పునఃపరిశీలన చేశాం. 144 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల పరిధిలో మార్కెట్ విలువలపై సమీక్ష జరిపాం. గ్రామీణ, పట్టణ మార్కెట్ విలువల సవరణ కమిటీలు అధ్యయనం చేశాయి. అభివృద్ధి, భూముల డిమాండ్, మార్కెట్ పరిస్థితులు, ఓఆర్ఆర్, ఆర్ఆర్ఆర్, కొత్త రోడ్లు, పారిశ్రామికాభివృద్ధి, మౌలిక వసతుల విస్తరణను ప్రమాణాలుగా తీసుకున్నాం. ఫ్లాట్ల విషయంలో అసమానతలు తొలగిస్తూ కొన్ని చోట్ల అన్ని అంతస్తులకు ఒకే ధర ఉంటుంది. ఇప్పటికే అధిక ధర ఉన్నచోట పెంపు ప్రతిపాదనలు లేవు. హెచ్ఎండీఏ, క్యూర్, ఇతర ప్రాంతాలకు ప్రాథమిక మార్కెట్ రేట్లు నిర్ణయించాం. వ్యవసాయ భూములు, ప్లాట్లు, ఫ్లాట్లకు కొత్త కనీస రేట్లు ఖరారు చేశాం. 2021 తర్వాత నిర్మాణ వ్యయాలు సవరించడంతో కొత్త ధరల అవసరం ఏర్పడింది. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పారదర్శకతతో సవరణలు చేపట్టాం"అని మంత్రి తెలిపారు.

# కర్ణాటక కొత్త ముఖ్యమంత్రిగా డీకే శివకుమార్ ప్రమాణస్వీకారం

మొదటిపేజీ తరువాయి

కర్ణాటక నూతన ముఖ్యమంత్రిగా డీకే శివకుమార్ ప్రమాణస్వీకారం చేశారు. గవర్నర్ థావర్‌చంద్ గహ్లోత్ ఆయనతో ప్రమాణం చేయించారు. బుధవారం లోక్‌భవన్‌లోని గ్లాస్‌హౌస్‌లో ఈ కార్యక్రమం జరిగింది. ఈ వేడుకకు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, అగ్రనాయకుడు రాహుల్ గాంధీ, కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, తెలంగాణ, కేరళ, హిమాచల్ ప్రదేశ్ సీఎంలు రేవంత్ రెడ్డి, వీడీ సతీశన్, సుఖ్విందర్ సింగ్ సుఖు, ఇతర ఏఐసీసీ నేతలు హాజరయ్యారు. రాజ్యాంగం మినీబుక్‌ను చేతబట్టి డీకే ప్రమాణస్వీకారం చేశారు. అంతకుముందు వేదికపై నుంచి ప్రజలకు సాష్టాంగ నమస్కారం చేశారు. తన సీనియర్ అయిన సిద్ధరామయ్యను వేదికపైనే డీకే సత్కరించారు.

జి. పరమేశ్వర ఉపముఖ్యమంత్రిగా, మరో 12 మంది మంత్రులుగా ప్రమాణం చేశారు. మాజీ సీఎం సిద్ధరామయ్య కుమారుడు యతీంద్ర, కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తనయుడు ప్రియాంక్ ఖర్గేకు మంత్రివర్గంలో చోటుదక్కింది. కేహెచ్ మునియప్ప, కె.జె.జార్జ్, ఎంబీ పాటిల్, రామలింగారెడ్డి, సతీశ్ జర్కిహోళి, కృష్ణభైరి గౌడ, యు.టి.ఖాదిర్, ఈశ్వర్ ఖండ్రే, భైరతి సురేశ్, శరణ్ ప్రకాశ్ పాటిల్‌కు మంత్రి పదవులు దక్కాయి.

# మేలో రికార్డు స్థాయిలో 1.21 కోట్ల శ్రీవారి లడ్డూల విక్రయం

మొదటిపేజీ తరువాయి



తిరుమల: ఈ ఏడాది మే నెలలో శ్రీవారి లడ్డూ ప్రసాదం విక్రయాలు రికార్డు స్థాయికి చేరుకున్నాయి. మొత్తం 1.21 కోట్ల లడ్డూలను విక్రయించినట్లు తితిదే వెల్లడించింది. 2024 మే నెలలో 1.01 కోట్లు, 2025 మే నెలలో 1.10 కోట్ల లడ్డూలను విక్రయించగా.. ఈసారి సంఖ్య మరింత పెరిగింది. రోజుకు సగటున 4.08 లక్షల లడ్డూలను తయారు చేసింది. లడ్డూల తయారీకి తితిదే రోజువారీగా 68 టన్నుల ముడి పదార్థాలను వినియోగిస్తోంది. ఇటీవలి కాలంలో శ్రీవారి లడ్డూ ప్రసాదం నాణ్యత, రుచి మరింత మెరుగుపడటంపై భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. నాణ్యత, సంప్రదాయం, భక్తి భావనల సమ్మేళనంగా నిలిచే శ్రీవారి లడ్డూ ప్రసాదం తిరుమల మహాత్మ్యాన్ని ప్రపంచవ్యాప్తంగా చాటి చెబుతోంది.

# దక్షిణాఫ్రికా ఉపాధ్యక్షుడితో సీఎం రేవంత్‌రెడ్డి భేటీ..

మొదటిపేజీ తరువాయి

సీఎం ఆహ్వానంపై మషాటిలే స్పందిస్తూ.. పెద్ద సంఖ్యలో తమ ప్రతినిధులు పాల్గొంటారని, ఈ సదస్సు ద్వారా ఇరు దేశాల మధ్య వ్యాపార, పారిశ్రామిక సంబంధాలు మరింత బలపడతాయని అభిప్రాయపడ్డారు.

అనంతరం జర్మనీలోని తురింగియా రాష్ట్ర ప్రభుత్వం ప్రతినిధులతో సీఎం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణలో వేగంగా విస్తరిస్తున్న శాస్త్ర సాంకేతిక, నైపుణ్యాభివృద్ధి, స్టార్టప్‌లు, జీవ వైజ్ఞానిక రంగాల్లో పరస్పర సహకారాన్ని ప్రోత్సహించడానికి రాష్ట్ర ప్రభుత్వంతో తురింగియా ప్రభుత్వం అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది.

# ఎంత సంపద ఉన్నా.. ఆరోగ్యం లేకపోతే లాభం ఉండదు: చంద్రబాబు

తక్కెళ్లపాడు: ప్రజల్లో నమ్మకం, విశ్వసనీయత ఉంటేనే ఏ వ్యవస్థ అయినా మనుగడ సాగిస్తుందని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. గుంటూరు జిల్లా తక్కెళ్లపాడులో లలిత పీవీఎస్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ఆసుపత్రి ప్రారంభోత్సవంలో చంద్రబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. లలిత ఆసుపత్రి.. ల్యాండ్ మార్క్ ఇన్‌స్టిట్యూట్‌గా తయారు కావాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు.

"ఎంత సంపద ఉన్నా ఆరోగ్యం లేకపోతే లాభం ఉండదు. సంపూర్ణ ఆరోగ్యం ఉన్నవారే నిజమైన ధనవంతులు. వేల కోట్లు, పదవులు ఉన్నా.. ఆరోగ్యం లేకపోతే ఉపయోగం లేదు. లలిత ఆసుపత్రి 600 పడకల సామర్థ్యంతో 900 మంది సిబ్బందితో ప్రారంభమైంది. 32 విభాగాలకు వైద్య సేవలు అందించే ఏకైక కేంద్రమిది.

సంజీవని పేరుతో డిజిటల్ హెల్త్ రికార్డు ప్రాజెక్టును తీసుకొస్తున్నాం. పేదవాళ్ల ఆరోగ్యాన్ని కాపాడేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నాం. మంచి అలవాట్లతో అనారోగ్యం మన దరి చేరదు. యోగా, ధ్యానం వంటి వాటికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నాం. మనం తినే ఆహారమే.. మన ఆరోగ్యాన్ని రక్షిస్తుంది" అని చంద్రబాబు తెలిపారు.

# ప్రజాస్వామ్యంలో ఎవరైనా.. ఎక్కడైనా సభలు నిర్వహించుకోవచ్చు:

**వైకాపా గుర్తింపును ప్రజలే రద్దు చేస్తారని వ్యాఖ్య.**

అమరావతి: హైదరాబాద్‌లో ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్ సభకు అనుమతి నిరాకరణపై ఏపీ సీఎం చంద్రబాబు స్పందించారు. తెలంగాణలో పవన్ కార్యక్రమాన్ని అడ్డుకోవడం సరికాదన్నారు. ప్రజాస్వామ్యంలో ఎవరైనా, ఎక్కడైనా సభలు నిర్వహించుకోవచ్చన్నారు. తానూ తమిళనాడుకి వెళ్లి ప్రచారం చేశానని చెప్పారు. "రాష్ట్ర విభజన జరిగి 12 ఏళ్ల సమయం గడిచిపోయింది. ప్రజలకు ఎవరు మంచి చేశారనేది అందరికీ తెలుసు. ప్రజలకు మంచి చేయడంలో నాయకులు పోటీ పడాలి గానీ, ప్రజల మధ్య విభేదాలు తెచ్చేందుకు పోటీపడకూడదు. అభివృద్ధిని లాజికల్‌గా తీసుకెళ్లాలి. అనవసరంగా వివాదాలు సృష్టించడం ఎవరికీ మంచిది కాదు"అని హితవు పలికారు.

డీఎస్సీ స్పోర్ట్స్ కోటా ఆరోపణలపై సీఎం స్పందిస్తూ.. డీఎస్సీపై విషప్రచారంతో యువతలో గందరగోళం సృష్టించేందుకు వైకాపా ప్రయత్నిస్తుందని మండిపడ్డారు. బ్రిడ్జ్ స్పోర్ట్స్‌పై అవగాహన లేకుండా గొడ్డలిపార్టీ నేతలు మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. నోరు, పేపర్, పేటీఎం బ్యాచ్ ఉన్నాయని.. నోటికొచ్చినట్లు మాట్లాడితే ఊరుకోబోమని హెచ్చరించారు. ప్రజలు వైకాపా గుర్తింపును రద్దు చేసే రోజు దగ్గర్లోనే ఉందన్నారు.

# ఈసారి కృష్ణానది వెస్ట్ బైపాస్ రోడ్డుపై యోగా కార్యక్రమం: ఏపీ సీఎం చంద్రబాబు

అమరావతి: ఆరోగ్యాంధ్రప్రదేశ్, స్వర్ణాంధ్రప్రదేశ్ సాధించాలంటే యోగాంధ్ర చాలా ముఖ్యమని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. రాష్ట్రంలో యోగా కార్యక్రమంపై ఆయన మీడియాతో మాట్లాడారు. జీవన విధానంలో యోగాను భాగం చేసేందుకు యోగాంధ్రను ఏటా జరపాలని నిర్ణయించామని సీఎం తెలిపారు. ఈ ఏడాది యోగా దినోత్సవానికి 'యోగా ఫర్ హెల్తీ ఏజ్' థీమ్‌ను పాటిస్తున్నట్లు చెప్పారు. వృద్ధాప్యంలోనూ ఆరోగ్యంగా జీవించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. సంజీవని పథకంలో యోగాను అనుసంధానం చేస్తామని తెలిపారు.


"ఈ నెల 7 నుంచి 20 వరకు 14 రోజులపాటు యోగా కార్యక్రమాలను నిర్వహించాలి. ప్రైవేటు, ప్రభుత్వ విద్యాసంస్థలు, కార్యాలయాలు అందరూ భాగస్వామ్యం కావాలి. ప్రతి జిల్లా, మండల కేంద్రం ఇలా ఎన్ని చోట్ల వీలైతే అన్ని చోట్ల యోగా కార్యక్రమాలు నిర్వహించాలి. యోగాంధ్ర 2026లో కనీసం కోటి మంది పాల్గొనేలా లక్ష్యం పెట్టుకోవాలి. 10 లక్షల మంది సర్టిఫైడ్ యోగా సాధకులను తయారు చేయాలి. గతేడాది యోగా కార్యక్రమాలతో అనేక రికార్డులు సాధించాం. ప్రపంచమంతా ఏపీ వైపు చూసేలా చేయగలిగాం. నిరుడు విశాఖ బీచ్ పక్కన రోడ్డుపై యోగా చేశాం. ఈసారి కృష్ణా నది వెస్ట్ బైపాస్ రోడ్డుపై యోగా చేస్తాం. అమరావతి అందాన్ని ప్రపంచానికి చూపించే అవకాశం కూడా ఉంటుంది" అని చంద్రబాబు అన్నారు.

21 వ్యాధులకు సంబంధించి యోగాసనాల వీడియోలను ప్రభుత్వ సలహాదారు మంతెన సత్యనారాయణ రాజు రూపొందించారని చంద్రబాబు తెలిపారు. సోషల్ మీడియాలో ఈ వీడియోలు అందుబాటులో ఉంటాయని వెల్లడించారు. 8142404888 కాల్ సెంటర్‌ను సంప్రదించి సమగ్ర సమాచారం తెలుసుకోవచ్చని చెప్పారు.

ప్రపంచస్థాయి సాఫ్ట్‌వేర్, ఏఐ ఇంజినీర్లకు వేగంగా శిక్షణ ఇవ్వడానికి, స్బేర్ బ్యాంక్ గేమిఫైడ్, పీర్-టు-పీర్ "స్కూల్ 21" కోడింగ్ అకాడమీలను భారతదేశంలోని ప్రధాన విద్యా కేంద్రాలలో ఏర్పాటు చేయాలని కోరారు. వేగవంతంగా అభివృద్ధి చెందుతున్న విశాఖపట్నంలో ఫార్మా, వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతిదారుల సౌలభ్యం కోసం దూరప్రాంతాలకు రూపాయి-రూబుల్ వాణిజ్య అనుమతులు, వ్యవస్థీకృత రుణాలు అందించాలని లోకేశ్ విజ్ఞప్తి చేశారు. తమ బ్యాంక్ భారత్‌లోని న్యూదిల్లీ కార్యాలయం ద్వారా ద్వైపాక్షిక కమర్షియల్ ఫైనాన్స్, కార్పొరేట్ బ్యాంకింగ్ కార్యకలాపాలు, భారత్-రష్యా క్లయింట్ డెలివరీ సేవలను అందిస్తున్నట్లు స్బేర్‌బ్యాంక్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ఆల్బర్ట్ యెఫిమోవ్ చెప్పారు. మంత్రి నారా లోకేశ్ చేసిన ప్రతిపాదనలను పరిశీలించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.

# ఆ ఛాన్స్ లేక స్పోర్ట్స్ కోటాపై పడ్డారు:

మొదటిపేజీ తరువాయి



"డీఎస్సీ పోస్టింగ్ అనేది ఎన్నో కుటుంబాలకు ఎమోషనల్ బాండింగ్. ఏ కోర్టు కేసూ అడ్డంకి రాకుండా అన్ని సమస్యలు పరిష్కరించి గౌరవప్రదంగా ప్రతి ఒక్కరికీ నియామక పత్రాలు అందజేశాం. ప్రశ్నపత్రాల లీక్‌కు అవకాశం లేకపోవటంతో స్పోర్ట్స్ కోటాపై పడ్డారు. గొడ్డలి పార్టీ నేతలు ఏది పడితే అది మాట్లాడుతున్నారు. ఆ పార్టీ నేతలకు సమస్యనే కావాలి.. సమాధానం కాదు. వైకాపా అధికారంలో ఉండగా 2022లో తెచ్చిన హారిజాంటల్ రిజర్వేషన్ ఆధారంగానే డీఎస్సీ నియామకాలు జరిగాయి. ఉపాధ్యాయులను మద్యం దుకాణాల ముందు పెట్టిన మహామహులు బ్రిడ్జ్ స్పోర్ట్స్‌పై అవగాహన లేమితో మాట్లాడుతున్నారు. బ్రిడ్జ్ స్పోర్ట్స్ అంటే గొడ్డలి పార్టీ నేతలు నిర్వహించిన జూద శిబిరాలు కాదు"అని మంత్రి అనిత మండిపడ్డారు.

# తెలంగాణ భూమిపుత్రులే పోటీ చేస్తామంటే అభ్యంతరమేంటి?:

మొదటిపేజీ తరువాయి

ఇందులో అన్ని వర్గాల నాయకులు ఉంటారు. ఇష్టం వచ్చినట్లు మాట్లాడి కులం వెనుక దాక్కొనే సంస్కృతి వద్దు. తెలంగాణలో పార్టీ ఆఫీసు తీసేసినా నాయకులు, జనసైనికులు అలాగే ఉన్నారు. నిన్న జరిగిన పరిణామాలతోనే తెలంగాణలో పోటీపై ప్రకటన చేయాల్సి వచ్చింది. దేశ సమగ్రతకు భంగం కలిగించేదేన్నయినా గట్టిగా అడ్డుకుంటా. తెలంగాణ, గద్దర్ కుటుంబ సభ్యులపై నాకు గౌరవం ఉంది. తెలంగాణ కోసం పనిచేస్తాం.

తెలంగాణ భూమిపుత్రుల జాగీరు. దాన్ని ఎవరూ కాదనరు. కానీ, అందులోకి రానివ్వమని చెప్పడంపైనే అభ్యంతరం వ్యక్తం చేశా. గద్దర్ వంటి వారు ఎప్పుడూ ఇలా ఎవరినీ రావొద్దని మాట్లాడలేదు. కేటీఆర్ నాకు సోదరుడితో సమానం. ఆయన ఏం మాట్లాడారో నేను వినలేదు. ఆంధ్రా నాయకులు ఎవరూ వెళ్లి తెలంగాణలో పోటీ చేయట్లేదు. తెలంగాణ భూమి పుత్రులే పోటీ చేస్తామంటే అభ్యంతరమేంటి? ఈ వ్యవహారం చిలికి చిలికి గాలివానలా మారింది. కుట్ర ఉందని నేను చెప్పలేను. విద్వేషాలకు ముగింపు పలకాలనేదే నా ఆలోచన" అని పవన్ అన్నారు.

# కాంగ్రెస్ గూటికి హన్మాజీపేట ఉపసర్పంచ్ ఆవునూరి శంకరవ్వ శంకరయ్య.. మరో 50 మంది కార్యకర్తలు

**- కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

వేములవాడ/ప్రజాదివాస్ జూన్ 03

సంక్షేమ పాలనకు ఆకర్షితులై చేరికలు.. హన్మాజీపేటలో కాంగ్రెస్ శ్రేణుల్లో నూతన జోష్ జిల్లాలో తుది దశకు వడ్ల కొనుగోళ్లు.. రాజకీయ స్వార్థం కోసమే దుష్ప్రచారం: ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ నియోజకవర్గంలో చేపడుతున్న ప్రగతి పనులు, రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వేములవాడ గ్రామీణ మండలం హన్మాజీపేట గ్రామానికి చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. గ్రామ స్థానిక బస్టాండ్ ఆవరణలో బుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ ఆవునూరి శంకరవ్వ శంకరయ్య ఆధ్వర్యంలో వార్డు సభ్యులు ఆవునూరి కార్తీక్, కోడం రవి, గొర్రె నర్సవ్వ తో పాటు సుమారు 50 మంది ముఖ్య కార్యకర్తలతో కలిసి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సమక్షంలో ఉప సర్పంచ్ దంపతులు అధికారికంగా కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వీరికి ఆది శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ చేరికలతో హన్మాజీపేట గ్రామంలో కాంగ్రెస్ శ్రేణుల్లో నూతన జోష్ నెలకొంది.అనంతరం ఏర్పాటు చేసిన సభలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సాగుతున్న కాంగ్రెస్ ప్రభుత్వ పాలనకు, నియోజకవర్గంలో తాము చేపడుతున్న నిరంతర అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై అనేక గ్రామాల్లో సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు ఇతర పార్టీల నుంచి పెద్ద ఎత్తున వలసలు వస్తున్నారని తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని ప్రతి గ్రామాన్ని మోడల్ విలేజ్‌గా తీర్చిదిద్దడమే తన ఆశయమని, అందుకోసం రాజకీయాలకు అతీతంగా నిధులు కేటాయిస్తున్నామని వెల్లడించారు. హన్మాజీపేట గ్రామ ప్రగతికి, మౌలిక వసతుల కల్పనకు తన వంతుగా పూర్తి సహకారం అందిస్తానని, అంతర్గత సిమెంట్ రోడ్లు, మురుగు కాలువల నిర్మాణానికి ప్రాధాన్యత ఇస్తామని భరోసా ఇచ్చారు.ఇదే సమయంలో జిల్లాలోని రైతాంగ సమస్యలపై ఆయన ప్రత్యేకంగా మాట్లాడారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఇప్పటికే వడ్ల కొనుగోళ్లు తుది దశకు చేరుకున్నాయని వెల్లడించారు. రైతులు పండించిన ప్రతి గింజనూ ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, ఐకేపీ కేంద్రాల ద్వారా పారదర్శకంగా ప్రక్రియ సాగుతోందని చెప్పారు. అయితే, కొందరు వ్యక్తులు తమ రాజకీయ స్వార్థం కోసం, ఉనికిని చాటుకోవడం కోసం సామాజిక మాధ్యమాల్లో, బయట వడ్ల కొనుగోళ్లపై కావాలనే దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఇలాంటి తప్పుడు ప్రచారాలను, పుకార్లను రైతులు, ప్రజలు ఎవరూ నమ్మవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యత అని



స్పష్టం చేశారు. పార్టీని నమ్ముకుని వచ్చిన ఉపసర్పంచ్‌తో పాటు ప్రతి ఒక్క ప్రజాప్రతినిధికి, కార్యకర్తకు సముచిత స్థానం కల్పిస్తామని, అందరినీ గుండెల్లో పెట్టుకుని చూసుకుంటామని ఆది శ్రీనివాస్ భరోసా ఇచ్చారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారంటీలు, సంక్షేమ ఫలాలు అర్హులైన ప్రతి పేద కుటుంబానికి చేరేలా పార్టీ శ్రేణులు చొరవ చూపాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సోయినేని కరుణాకర్, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు సామ తిరుపతిరెడ్డి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తీగల ఎల్లయ్య గౌడ్, డివిజన్ ఆత్మ కమిటీ మెంబర్ చెన్నాడి శ్యామల, జిల్లా డిసిసి కార్యదర్శి వకుళభరణం శ్రీనివాస్, బాలసాని శ్రీనివాస్ గౌడ్, పార్టీ మండల నాయకులు చెన్నాడి గోవర్ధన్ రెడ్డి, చిలక ప్రభాకర్, మర్రిపల్లి మల్లేశం, ప్రజాప్రతినిధులు, హన్మాజీపేట గ్రామ ప్రజలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# శాత్రాజూపల్లిలో అగ్నిప్రమాదం.. గీత కార్మికుల ఉపాధికి తీవ్ర నష్టం



వేములవాడ / ప్రజాదివాస్ జూన్ 03

వేములవాడ మున్సిపల్ శాత్రాజూపల్లి పరిధిలోని పరంపోగు ప్రాంతంలో జరిగిన అగ్నిప్రమాదంలో పెద్ద సంఖ్యలో ఈత, తాటి చెట్లు దగ్ధమయ్యాయి. ఈ ప్రమాదంతో గీత కార్మికుల జీవనాధారం తీవ్రంగా దెబ్బతింది. అనేక సంవత్సరాలుగా గీత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న కుటుంబాలు ఉపాధిని కోల్పోయి ఆందోళన చెందుతున్నాయి. ఈ ఘటనపై గౌడ సంఘం అధ్యక్షులు వికుర్తి నారాయణ గౌడ్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. అగ్నిప్రమాదం వల్ల గీత కార్మికులకు అపార నష్టం వాటిల్లిందని, వారి కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడిందని అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి నష్టాన్ని అంచనా వేసి బాధిత గీత కార్మికులకు తగిన ఆర్థిక సహాయం అందించాలని ఆయన కోరారు. అలాగే దగ్ధమైన ఈత, తాటి చెట్ల పునరుద్ధరణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ ఘటనతో గ్రామ ప్రజలు కూడా తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలిచి, వారి ఉపాధి పునరుద్ధరణకు అవసరమైన సహాయ సహకారాలు అందించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# నిరుద్యోగులకు భారీ శుభవార్త.. మూడు నోటిఫికేషన్లు జారీ..

**దరఖాస్తు, పరీక్షల తేదీలు ఇవే.. ఈ నెలలోనే మరో 1800 పోస్టులు..**

హైదరాబాద్ ప్రజాదివాస్ జూన్ 03



రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవంవేళ మూడు ఉద్యోగ నోటిఫికేషన్లను తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (౮ఈూాజ) విడుదల చేసింది. రోడ్లు, భవనాల శాఖ, రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి శాఖల్లో మొత్తం 290 అసిస్టెంట్ ఇంజనీర్ పోస్టులను భర్తీ చేయనున్నట్లు ప్రకటించింది.మూడు నోటిఫికేషన్లలో మొత్తం 290 పోస్టులకుగాను ఆర్అండ్‌బీ శాఖలోని 222 ఏఈఈ సివిల్ పోస్టులు, 49 ఏఈఈ ఎలక్ట్రికల్ పోస్టులు ఉన్నాయి. పొల్యూషన్ కంట్రోల్ బోర్డులో 19 అసిస్టెంట్ ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ పోస్టులు ఉన్నాయి. వీటిలో ఏఈఈ (సివిల్) పోస్టులకు జూన్ 6 నుంచి జూలై 13వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. అదేవిధంగా.. ఏఈఈ (ఎలక్ట్రికల్) పోస్టులకు జూన్ 8 నుంచి జూలై 15వరకు, అసిస్టెంట్ ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ పోస్టులకు జూన్ 10 నుంచి జులై 17వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకోనేవారికి 18 నుంచి 44 సంవత్సరాలలోపు వయస్సు కలిగి ఉండాలి.ఆర్అండ్‌బీ శాఖలోని 222 అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు (సివిల్ ) పోస్టులకు, 49 ఏఈఈ ఎలక్ట్రికల్ పోస్టులకు దరఖాస్తు చేసుకున్న వారికి అక్టోబరు నెలలో పరీక్షలు నిర్వహించనున్నారు. రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలిలో 19 అసిస్టెంట్ ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ల పోస్టులకు సెప్టెంబర్ నెలలో పరీక్షలు ఉంటాయని అధికారులు తెలిపారు.ఇదిలాఉంటే.. రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. నిరుద్యోగులకు మరో శుభవార్త తెలిపారు. ఉద్యోగాల నోటిఫికేషన్ల జారీ నిరంతర ప్రక్రియ అని.. ఈనెలలోనే 1800 ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్లు ఇస్తామని ప్రకటించారు. ఈనెలలోనే టీజీపీఎస్సీ నుంచి ఇంజనీరింగ్, పీసీబీ, అటవీశాఖ, టౌన్ ప్లానింగ్, విద్యాశాఖలో ఉద్యోగాల నోటిఫికేషన్లు రానున్నట్లు తెలిపారు. ఇప్పటికే న్యాయపరమైన సమస్యలు లేకుండా 67వేలకుపైగా ఉద్యోగాలు భర్తీ చేశామని అన్నారు.

# గుండు గీయించుకుంటే హాజరు పడదా?...

**- సాంకేతికతతో కూలీలకు అగచాట్లు..**
**- వేములవాడకు మొక్కు తీర్చుకున్నాక బయోమెట్రిక్ యాప్‌తో ఇక్కట్లు...**

వేములవాడ /ప్రజాదివాస్ జూన్ 03




సాంకేతికతతో పారదర్శకత పెరుగుతుందనుకుంటే, అది అప్పుడప్పుడు సామాన్యులకు వింత సమస్యలను తెచ్చిపెడుతోంది. రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండలంలో తాజాగా జరిగిన ఒక ఘటన దీనికి అద్దం పడుతోంది. దైవ ప్రార్థన కోసం గుండు చేయించుకోవడం ఆ కూలీలకు శాపంగా మారింది. బయోమెట్రిక్ యాప్‌లో తమ ముఖం సరిగా నమోదు కాక, హాజరు వేసేందుకు వారు నానా తిప్పలు పడాల్సి వచ్చింది. ఎర్రగడ్డ తండాకు చెందిన నలుగురు ఉపాధి హామీ కూలీలు ఇటీవల వేములవాడ రాజన్న స్వామికి తమ మొక్కులను చెల్లించుకున్నారు. అందులో భాగంగా గుండు చేయించుకున్నారు. మరుసటి రోజు పనికి వెళ్ళిన వారికి బయోమెట్రిక్ యాప్‌లో చుక్కెదురైంది. ముఖ గుర్తింపు (ఫేస్ రికగ్నిషన్) ఆధారంగా పనిచేసే ఈ యాప్, వారి రూపంలో వచ్చిన మార్పును గుర్తించలేకపోయింది. దీంతో హాజరు పడక కూలీలు అయోమయానికి గురయ్యారు. యాప్ స్పందించకపోవడంతో పాత ఫోటోకు దగ్గరగా కనిపించేందుకు కూలీలు నానా ప్రయత్నాలు చేశారు. చివరకు తమ తలలపై సీటు కవర్లను కప్పుకుని, ముఖాన్ని పాత రూపానికి దగ్గరగా కనిపించేలా ప్రయత్నించగా, ఎట్టకేలకు యాప్ స్పందించి హాజరు నమోదైంది. ఈ వింత దృశ్యం చూసిన వారంతా ఆశ్చర్యానికి గురయ్యారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియోలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.రూపంలో చిన్న మార్పులు వచ్చినంత మాత్రాన యాప్ గుర్తించకపోవడం సరికాదని కూలీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో యాప్ సులభంగా గుర్తించేలా సాఫ్ట్‌వేర్‌ను అప్‌డేట్ చేయాలని, లేదంటే తమ ఉపాధి అవకాశాలకు గండి పడుతుందని వారు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. సాంకేతికత ఎంత అభివృద్ధి చెందినా, క్షేత్రస్థాయిలో ఇలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలని అధికారులు ఆలోచించాల్సిన సమయం ఆసన్నమైంది.

# వివిధ ప్రాంతాల మార్కెట్ యార్డుల సందర్శనలో వేములవాడ మార్కెట్ కమిటీ పాలకవర్గం

**- వేములవాడ మార్కెట్ చైర్మన్ రొండి రాజు ఆధ్వర్యంలో 'స్టడీ టూర్'**



వేములవాడ/ప్రజాదివాస్ జూన్ 03

వేములవాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో రైతులకు మరింత నాణ్యమైన సేవలు అందించడమే కాకుండా, మార్కెటింగ్ రంగంలో వస్తున్న ఆధునిక మార్పులను అంచనా వేసేందుకు ఒక ప్రత్యేక అధ్యయన పర్యటన కార్యక్రమాన్ని చేపట్టారు. మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు నేతృత్వంలో పాలకవర్గ సభ్యుల ఉన్నత స్థాయి బృందం వివిధ ప్రాంతాల్లోని ప్రముఖ వ్యవసాయ మార్కెట్ యార్డులను సందర్శించడానికి తరలివెళ్లింది. మారుతున్న కాలానికి అనుగుణంగా మార్కెట్లలో తీసుకురావాల్సిన సంస్కరణలపై ఈ బృందం ప్రత్యేకంగా అధ్యయనం చేయనుంది. ఈ సుదీర్ఘ పర్యటనలో భాగంగా ఆయా ప్రాంతాల్లో రైతులు పండిస్తున్న వివిధ రకాల సాంప్రదాయ, వాణిజ్య పంటలను, వాటి సాగు పద్ధతులను పాలకవర్గ సభ్యులు క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్నారు.అంతేకాకుండా, ఆయా ప్రాంతాల్లోని మార్కెట్ యార్డులలో రైతులకు కల్పిస్తున్న మౌలిక వసతులు, పంటల కొనుగోలు ప్రక్రియ, వేలం పాటల నిర్వహణ, ఈ-నామ్ విధానం అమలు, మరియు నిల్వ సామర్థ్యానికి సంబంధించిన ఉత్తమ మేనేజ్‌మెంట్ పద్ధతులను అక్కడి అధికారులను అడిగి తెలుసుకుంటున్నారు. వివిధ మార్కెట్లలో విజయవంతంగా అమలువుతున్న మేలైన పద్ధతులను క్షుణ్ణంగా పరిశీలించి, వాటిని వేములవాడ మార్కెట్ యార్డులో కూడా ప్రయోగాత్మకంగా అమలు చేసేందుకు ఈ పర్యటన ఎంతగానో దోహదపడుతుందని భావిస్తున్నారు. ఇతర ప్రాంతాల్లోని మార్కెట్లలో ఉన్న అనుకూలతలను మన వద్ద కూడా ప్రవేశపెట్టడం ద్వారా స్థానిక రైతులకు దళారీల బెడద లేకుండా, మద్దతు ధర లభించేలా చేయవచ్చని చైర్మన్ రొండి రాజు ఈ సందర్భంగా ఆశాభావం వ్యక్తం చేశారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని మార్కెట్ యార్డులలో ఎలా ఉపయోగించుకోవచ్చో తెలుసుకోవడానికి ఈ అధ్యయన పర్యటన ఒక మంచి అవకాశమని పాలకవర్గ సభ్యులు పేర్కొన్నారు. రైతు శ్రేయస్సే ధ్యేయంగా సాగుతున్న ఈ పర్యటనలో వేములవాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్‌తో పాటు డైరెక్టర్లు కత్తి కనకయ్య, ఖమ్మం గణేష్, పాలకుర్తి పరశురాం, చెరుకు శంకర్, మానుపాటి పరుశురాం తదితరులు పాల్గొన్నారు. వీరంతా అక్కడి మార్కెట్ కమిటీ ప్రతినిధులతో ప్రత్యేకంగా సమావేశమై, మార్కెట్ల బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలపై సుదీర్ఘంగా చర్చించారు.

# ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశంలో పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ విప్

వేములవాడ/ప్రజాదివాస్ జూన్ 03



రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజకవర్గ పరిధిలోని కొనరావుపేట మండలం మర్తన్నపేట, కథలాపూర్ మండలం తండ్రియాల గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.. ఈ సందర్భంగా లబ్ధిదారులకు నూతన వస్త్రాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.. ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూ ప్రభుత్వం పేదల సంక్షేమానికి కట్టుబడి ఉందని తెలిపారు.. అర్హులైన ప్రతి కుటుంబానికి గృహ వసతి కల్పించాలనే లక్ష్యంతో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తున్నామని పేర్కొన్నారు.

ప్రజా దివాస్
తెలుగు దినపత్రిక
గురువారం 04-06-2026

## నా భర్త ప్రాణాలు కాపాడండి భార్య ఆవేదన

- షుగర్ వ్యాధితో కాలు తీసివేత
- ఆర్థిక సహాయం కొరకు భార్య లక్ష్మి ఎదురుచూపు



ముస్తాబాద్/ జూన్ ప్రజా దివాస్
రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రానికి చెందిన జక్కుల చంద్రం తండ్రి నాంపల్లి అను అతనికి షుగర్ వ్యాధి రావడంతో గత గత కొన్ని సంవత్సరాల నుండి జీవనోపాధి కరువై మండల కేంద్రంలో దాదాపు 10 సంవత్సరాల నుండి స్కూల్ బస్సు నడుపుకుంటూ కుటుంబాన్ని పోషించుకునేవారు గత ఆరు మాసాల నుండి షుగర్ వ్యాధి అధికం కావడంతో మెరుగైన వైద్యం కోసం దాదాపు నాలుగు లక్షల వరకు అప్పులు చేసి ఖర్చుపెట్టిన చివరికి నా భర్త యొక్క ఎడమ కాలు తీసివేయడం జరిగింది మాది చాలా బీద కుటుంబం ఇప్పుడు కుటుంబాన్ని పోషించే ఇంటి పెద్ద మంచాన పడడంతో కుటుంబం దిక్కు తోసని  స్థితిలో బిక్కు బిక్కు మంటూ కాలాన్ని నెట్టికస్తున్న వైనం మెరుగైన వైద్యం కోసం చేతిలో చిల్లిగవ్వ లేక దాతలు సహాయం కొరకు జక్కుల చంద్రం భార్య లక్ష్మి ఎదురుచూపులు మానవతా దృక్పథంతో దాతలు ఎవరికి తోచిన విధంగా ఆర్థిక సహాయాన్ని అందించి కుటుంబానికి అండగా నిలవాలని కుల పెద్దలు కోరారు ఆర్థిక సహాయాన్ని అందించాల్సిన ఫోన్ పే ఽ గూగుల్ పే  నంబర్, 7674055877 జక్కుల సంజీవ్ ఆదరించండి ఆర్థిక సహాయం అందించండి

## పోలీస్ అమరవీరుల స్మారకార్థం క్రికెట్ పోటీలు.. టాస్ వేసి ప్రారంభించిన చల్మెడ లక్ష్మీనరసింహారావు

క్రీడాకారులను ప్రోత్సహించడంలో ఎల్లప్పుడూ ముందుంటాం: వేములవాడ బిఆర్ఎస్ ఇన్చార్జ్ చల్మెడ



వేములవాడ/ప్రజాదివాస్ జూన్ 03
యువత చెడు అలవాట్లకు బానిస కాకుండా క్రీడల పట్ల ఆసక్తి చూపాలని బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు పిలుపునిచ్చారు. రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలో పోలీస్ అమరవీరుల స్మారకార్థం నిర్వహిస్తున్న రాజన్న ప్రీమియర్ లీగ్ సీజన్-8 గ్రేస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్‌ను ఆయన ముఖ్య అతిథిగా హాజరై టాస్ వేసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మ్యాచ్ ప్రారంభానికి ముందు ఆయన క్రీడాకారులందరినీ ప్రత్యేకంగా పరిచయం చేసుకుని, వారికి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా చల్మెడ లక్ష్మీనరసింహారావు మాట్లాడుతూ యువత మానసిక, శారీరక దృఢత్వానికి క్రీడలు ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ నిత్య జీవితంలో క్రీడలను ఒక భాగంగా చేసుకోవాలని, గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభావంతులైన క్రీడాకారులను ప్రోత్సహించేందుకు తాము ఎల్లప్పుడూ ముందుంటామని భరోసా ఇచ్చారు. పోలీస్ అమరవీరుల జ్ఞాపకార్థం ఇలాంటి క్రీడా పోటీలు నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు. క్రీడాకారులు గెలుపోటములను సమానంగా స్వీకరిస్తూ క్రీడా స్ఫూర్తిని చాటాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ నిమ్మశెట్టి విజయ్, గోలి మహేష్, సీనియర్ నాయకులు వెంగళ శ్రీకాంత్ గౌడ్, రేగుల రాజేశం, కమలాకర్ రెడ్డి, మంత సందీప్, పబ్బ మహేష్, సంతోష్, శేఖర్, అనిల్ పాల్గొన్నారు. వారితో పాటు టోర్నమెంట్ నిర్వాహకులు పిల్లి నిఖిల్, మర్రిశెట్టి రాజు, నవీన్, జక్కని శేఖర్ మరియు పెద్ద సంఖ్యలో క్రీడాభిమానులు, యువకులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ వినియోగంపై అవగాహన

ముస్తాబాద్ /జూన్ 3 ప్రజా దివాస్
ముస్తాబాద్ మండలంలో పలు గ్రామాలలో సింగిల్ యూజ్  ప్లాస్టిక్ వల్ల పర్యావరణానికి కలిగే హానిని గురించి పలు గ్రామాలలో అధికారులకు అవగాహన కల్పించారు ప్లాస్టిక్ వస్తువులను ఒక్కసారి మాత్రమే ఉపయోగించే ప్లాస్టిక్ వస్తువులను నివారించాలని కోరారు




## రేపటి నుంచే వార్డు సభలు.. పకడ్బందీగా విజయవంతం చేయాలని మున్సిపల్ చైర్మన్ ఆదేశం

- నేడు మున్సిపల్ కార్యాలయంలో వార్డు ఆఫీసర్లతో ప్రత్యేక సమావేశం
- సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ నిబంధనలు కచ్చితంగా అమలు చేయాలి: పుల్కం రాజు
- వర్షాకాలం ముందస్తు సన్నద్ధత.. పారిశుధ్యం, డ్రైనేజీల శుభ్రతపై ప్రత్యేక యాక్షన్ ప్లాన్
- వార్డు సభల్లోనే క్షేత్రస్థాయి సమస్యలు, ప్రజా ఫిర్యాదుల తక్షణ పరిష్కారం
- "జల్ సంచయ్ జల్ భాగీధారి" పట్టణ ప్రగతిలో ప్రజలంతా భాగస్వాములు కావాలి





వేములవాడ/ప్రజాదివాస్ జూన్ 03
వేములవాడ మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు అధ్యక్షతన వార్డు ఆఫీసర్లతో బుధవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు మాట్లాడుతూ, స్థానిక శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు పట్టణంలో ప్రజా పాలన ప్రగతి కార్యక్రమాలను పకడ్బందీగా నిర్వహించడం జరుగుతోందని స్పష్టం చేశారు. రేపటి నుంచి ప్రారంభం కానున్న వార్డ్ సమావేశాలను అత్యంత ప్రణాళికాబద్ధంగా నిర్వహించి, విజయవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. శాసనసభ్యుల ఆశయాలకు అనుగుణంగా పట్టణాన్ని అన్ని రంగాల్లో ముందంజలో ఉంచేందుకు ఈ కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని ఆయన పేర్కొన్నారు.ముఖ్యంగా రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యల కోసం ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలన్నారు. పట్టణంలో పారిశుధ్యాన్ని మెరుగుపరచడానికి 'సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ రూల్స్, 2026' నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని, ఎక్కడికక్కడ చెత్తను శాస్త్రీయంగా సేకరించి తరలించాలని ఆదేశించారు. వర్షపు నీరు నిల్వ ఉండకుండా నీటి స్తబ్దత నివారణకు చర్యలు చేపట్టాలని, ఇందుకోసం కాలువల నిర్మూలన మరియు శుభ్రపరిచే పనులను వేగవంతం చేయాలన్నారు. "జల్ సంచయ్ -- జల్ భాగీధారి" కింద పట్టణంలో రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్ల నిర్మాణం చేపట్టాలని, కలుషిత నీటి సమస్య రాకుండా తాగునీటి సరఫరా మరియు క్లోరినేషన్ నిర్వహణను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. పట్టణంలోని రోడ్లు, వీధిలైట్ల నిర్వహణను ఎప్పటికప్పుడు చూసుకోవాలని, పర్యావరణ పరిరక్షణ కార్యకలాపాలలో భాగంగా ప్రతి వార్డులో ప్లాంటేషన్ పనులను ముమ్మరం చేయాలని స్పష్టం చేశారు.వార్డు సభలకు వచ్చే ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని, క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలను స్వయంగా పరిశీలించి వార్డు సభల ద్వారానే వాటిని తక్షణమే పరిష్కరించేందుకు అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నేతృత్వంలో సాగుతున్న ఈ పట్టణ ప్రగతి కార్యక్రమాలలో ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని, వార్డుల వారీగా జరిగే ఈ సభలకు ప్రజలందరూ పెద్ద ఎత్తున హాజరై పట్టణాభివృద్ధిలో భాగస్వాములు కావాలని చైర్మన్ పుల్కం రాజు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ లోకేష్, మేనేజర్ సంపత్ రెడ్డి, వార్డ్ ఆఫీసర్లు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ, వార్డు సభలను విజయవంతంగా నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్
- ఆయిల్ పామ్ సాగు, పంటల మార్పిడిపై రైతులకు అవగాహన కల్పించాలి
- ఘన వ్యర్థాల నిర్వహణపై స్పష్టంగా వివరించాలి
- బడి బాట కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- ప్రత్యేక గ్రామ, వార్డు సభల నిర్వహణపై సమీక్ష నిర్వహించిన కలెక్టర్





రాజన్నసిరిసిల్ల, జూన్ -03 ప్రజా దివాస్
ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఈ నెల 4, 6, 8, 10 తేదీలలో నిర్వహించనున్న ప్రత్యేక గ్రామ, వార్డు సభలను విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ అధికారులను ఆదేశించారు.సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో తహసీల్దార్లు, ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్లు, మండల వ్యవసాయ అధికారులు, ఎంపీఓలతో బుధవారం అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సమీక్ష నిర్వహించారు.ప్రజాపాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రతి గ్రామం, వార్డులో సభలు నిర్వహించి, ప్రజలతో ప్రత్యక్షంగా చర్చించాలని, సంబంధిత శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలని సూచించారు.గ్రామ సభల వేదికగా పంటల మార్పిడి, ఆయిల్ పామ్ సాగు, ఫార్మర్ రిజిస్ట్రీ, సన్న వడ్ల సాగు తదితర అంశాలపై రైతులకు విస్తృత అవగాహన కల్పించాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. లాభదాయక పంటగా ఆయిల్ పామ్ సాగు విస్తరణకు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు.ఘన వ్యర్థాల నిర్వహణ కార్యక్రమాలను ప్రభావవంతంగా అమలు చేయాలని, కంపోస్ట్ షెడ్లను సక్రమంగా నిర్వహించి పూర్తి స్థాయిలో వినియోగంలోకి తీసుకురావాలని సూచించారు. వర్షాకాలం నేపథ్యంలో గ్రామాల్లో చేపట్టాల్సిన పనులను ముందుగానే గుర్తించి కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని తెలిపారు.పర్యావరణ పరిరక్షణ, పారిశుద్ధ్య నిర్వహణకు ప్రాధాన్యత ఇవ్వాలని, మిషన్ భగీరథ ట్యాంకులను శుభ్రపరచాలని ఆదేశించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపట్టడంతో పాటు ఫాగింగ్ యంత్రాలు అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు.వనమహోత్సవం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా మొక్కలు నాటి సంరక్షణపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. మొక్కలు నాటేందుకు ముందుగానే గుంతలు సిద్ధం చేయడంతో పాటు నర్సరీల నిర్వహణ, ఎవెన్యూ ప్లాంటేషన్ కార్యక్రమాలను చేపట్టాలని ఆదేశించారు.గ్రామ, వార్డు సభల్లో బడి బాట కార్యక్రమంపై విస్తృత ప్రచారం నిర్వహించాలని, మండల విద్యాధికారులు, ఇంటర్ విద్యాధికారులు ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో ప్రభుత్వం కల్పిస్తున్న మౌలిక సదుపాయాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. విద్యాసంస్థల పునఃప్రారంభానికి ముందే పరిశుభ్రత పనులు పూర్తి చేయాలని ఆదేశించారు.జనగణన నిర్వహణలో ఛార్జ్ అధికారులు ప్రత్యేక పర్యవేక్షణ చేయాలని, ఎన్యూమరేటర్లకు పూర్తి స్థాయి అవగాహన ఉండేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఈ నెల 15వ తేదీ నుంచి ప్రారంభమయ్యే షెడ్యూల్ ప్రకారం శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు.ఎస్ఐఆర్ మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని, ప్రజలకు కలిగే సందేహాలను నివృత్తి చేయాలని సూచించారు. 14 రకాల గుర్తింపు కార్డుల్లో ఏదైనా ఒకటి చూపిస్తే సరిపోతుందని ప్రజలకు అవగాహన కల్పించాలని చెప్పారు. బీఎల్‌వోలు అప్రమత్తంగా వ్యవహరించాలని, అంగన్‌వాడీ సిబ్బంది, మున్సిపాలిటీల్లోని ఆర్పీలు తహసీల్దార్లకు సహకరించాలని ఆదేశించారు.గ్రామ, వార్డు సభలకు జన సమీకరణ చేపట్టాలని, ఎజెండా ప్రకారం ప్రతీ అంశంపై చర్చించాలని అన్నారు.సమీక్షలో జిల్లా వేములవాడ ఆర్డీఓ కె.ఎస్.బి కుమారి, వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి లక్ష్మీనారాయణ, పంచాయతీ అధికారి షర్ఫుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఈరోజు రామన్నపేట గ్రామంలో సామూహిక ఇందిరమ్మ ఇల్లు గుర్హపవేశం

కొనరావుపేట మండలం/ ప్రజాదివాస్ జూన్ 03
ఈరోజు రామన్నపేట గ్రామశీ లో సామూహిక ఇందిరమ్మ ఇల్లు గుర్హపవేశం ప్రారంభించిచడం జరిగింది ఇందులో గ్రామ సర్పంచ్ కంది లక్ష్మి రాజశేఖర్ రెడ్డి ఉప సర్పంచ్ రామ్ రెడ్డి సెక్రటరీ సుచిత మేడం.ఇందిరమ్మ కమిటీ మెంబర్లు మరియు వార్డు మెంబెర్స్ గ్రామ ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొనడం ప్రతి ఇంటి ముందు మొక్కలు నాటడం జరిగింది లబుద్ధి పొందిన అన్ని ఇండ్లను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించడం జరిగింది.





# కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**- శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి**

ప్రజాదివాస్

దేశానికి వెన్నెముక మహిళలే మహిళా సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది గ్రామీణ మహిళల అభివృద్ధికి మహిళా సమైక్య భవనాలు దోహదం చేస్తాయి మహిళలను గౌరవించుకునే పార్టీ కాంగ్రెస్ పార్టీ,ప్రతి కుటుంబం ఆర్థికంగా అభివృద్ధి నా ధ్యేయం పరకాల మహిళా డైరీలో ప్రతి మహిళా భాగస్వామ్యం కావాలి సంగెం మండలంలోని పలు గ్రామాల్లో మహిళా సమైక్య భవనం లకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి బుధవారం సంగెం మండలం మొండ్రాయి గ్రామం కేకే ఫంక్షన్ హాల్ యందు మొండ్రాయి,గొల్లపల్లి, బాలు నాయక్ తండ, ముమ్మిడివరం, వంజరపల్లి మరియు తిమ్మాపురం గ్రామ ప్రభుత్వ పాఠశాల యందు తిమ్మాపురం, గాంధీనగర్, నర్సానగర్, కొత్తగూడెం గ్రామాలలో నిర్మించనున్న మహిళా సమైక్య భవనం లకు పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి శంకుస్థాపన చేశారు.అనంతరం ఎమ్మెల్యేని శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విరివిరిగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ మహిళల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఎనలేని ప్రాధాన్యత ఇస్తోందని,కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే సంకల్పంతో అనేక కార్యక్రమాలు అమలు చేస్తోందని తెలిపారు.గ్రామాల్లో నిర్మిస్తున్న మహిళా సమైక్య భవనాలు మహిళల అభివృద్ధికి, సాధికారతకు కేంద్రాలుగా నిలుస్తాయి. స్వయం సహాయక సంఘాల సమావేశాలు, నైపుణ్యాభివృద్ధి శిక్షణలు, ఉపాధి కార్యక్రమాల నిర్వహణకు ఈ భవనాలు ఎంతగానో ఉపయోగపడతాయి అన్నారు.దేశానికి వెన్నెముక మహిళా సోదరీమణులే అని,మహిళల ఆర్థిక, సామాజిక, రాజకీయ సాధికారత కోసం కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోంది అన్నారు.ప్రతి మహిళ స్వయం సమృద్ధిగా ఎదిగి కుటుంబానికి, సమాజానికి, రాష్ట్రానికి దేశానికి ఆదర్శంగా నిలవాలన్నదే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం అన్నారు.కుట్టు శిక్షణ ద్వారా మహిళలకు కాకతీయ మెగా టెక్స్టైల్ పార్కులో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాం అన్నారు. మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించినప్పుడే సమాజం మరింత శక్తివంతంగా తయారవుతుందని అన్నారు.మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు పరిమితిని రూ 5 లక్షల నుండి 10 వరకు పెంచి, బ్యాంకు రుణాల వడ్డీని ప్రభుత్వమే భరిస్తుంది అన్నారు. మహిళలకు ఉచితబస్ ప్రయాణం, పెట్రోల్ బంకులు,సోలార్ విద్యుత్ ఉత్పత్తి, రైస్ మిల్లులు, మహిళా శక్తి సూపర్





బజార్లు, వి హబ్ సెంటర్ ,మహిళా ఉత్పత్తుల మార్కెటింగ్కు అనుగుణంగా ఆధునిక వసతులతో గ్రామ మహిళా భవనాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు.పరకాల మహిళా డైరీ ఏర్పాటు మహిళలపై పూర్తి నమ్మకంతో ఏర్పాటు చేస్తున్నామని, ప్రతి మహిళా భాగస్వామ్యం కావాలని కోరారు.రేవంత్ అన్న నాయకత్వంలో మహిళా సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు.200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500రూ వంటగ్యాస్,సన్న బియ్యం, హాస్టల్ విద్యార్థులకు డైట్ చార్జెస్ పెంపు,ఆరోగ్య శ్రీ 10 లక్షలకు పెంపు, ఇందిరమ్మ ఇండ్లు, ఏకకాల రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా తదితర సంక్షేమ పథకాలను అందిస్తున్నామని అన్నారు.

# ప్రత్యేక తెలంగాణ కోసం ఉపవాసాలు ఉన్నది ఒకరైతే ఉపాధి పొందుతున్నది మరొకరు

**- తెలంగాణ ఉద్యమ నాయకుడు..... సంభు వెంకటరమణ**

ప్రజాదివాస్

ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం నిరాహార దీక్షలు చేసి ఉపవాసాలు ఉండి ధర్నాలు చేసి ఆత్మహత్యలు చేసుకుని ప్రాణాలు తీసుకున్నది ఒకరైతే దాన్ని లబ్ధి పొందుతున్నది మరొకరిని తెలంగాణ రాష్ట్ర కోసం ఉద్యమాలు చేసిన నాయకుడు సంభు వెంకటరమణ అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం ప్రతి గ్రామంలో కులాల వారీగా మతాలవారీగా రిలేనిరాహార దీక్షలు చేసి రోడ్డు మీదనే వంట



వార్పు లుచేసి ఉద్యమాలు చేసిన నాయకులను పక్కనపెట్టినారు. పార్లమెంటులో సోనియా గాంధీ గారు సుష్మా స్వరాజ్ కడుపులో తలపెట్టి ఆంధ్ర వాళ్ళు ఎన్ని ఎత్తిన పక్కన పెట్టి ప్రత్యేక తెలంగాణకు కారకురాలైన సోనియాగాంధీని ఉద్యమాలు చేసిన నాయకులను పక్కనపెట్టి ఫ్లెక్సీలు కట్టుకొని జీబులు తీసుకొని ఊర్లు తిరిగిన వారికి పది సంవత్సరాలు అధికారం చేతికి ఇస్తే ఉద్యమ నాయకులకు ఏమాత్రం గౌరవం లేకుండా ధనిక రాష్ట్రాన్ని దరిద్ర రాష్ట్రంగా మార్చి పోయారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అయినా ఉద్యమ నాయకులను గుర్తించి వారిని గౌరవపూర్వకంగా గౌరవిస్తే అదే గొప్ప ఈరోజు తెలంగాణ ఆవిర్భావం రోజు సందర్భంగా ఏర్పాటు చేసిన సభలు పాత జ్ఞాపకాలను అప్పుడు చేసుకున్నారు మార్గదర్శి స్కూల్లో మరియు అన్ని ప్రభుత్వ కార్యాలయంలో గిరిజన కార్పొరేషన్ లో జాతీయ జెండాఎత్తి పిల్లలకు స్వీట్లు పెట్టారు.

# విద్యానగర్ కాలనీలో పసికందు ముఖాన్ని పిక్కుతున్న కుక్కలు

**- ప్రైవేట్ హాస్పిటల్ వారే ఉండొచ్చు అనే అనుమానం.... కాలనీవాసులు**

ప్రజాదివాస్

నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట మున్సిపల్ కేంద్రంలోని విద్యానగర్ కాలనీలో విషాదం చోటుచేసుకుంది. అప్పుడే పుట్టిన పసికందును చెట్లపొదల్లో పడేసిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. విద్యానగర్ కాలనీ గౌతమి స్కూల్ వెనుక భాగంలో ఉన్నటువంటి ఖాళీ స్థలంలో చెట్ల పోదల్లో ఆడబిడ్డను పడేయడంతో ఆ పసికందు ముఖాన్ని కుక్కలు పూర్తిగా పీక్కు తిన్నాయి. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని పసికందు మృతదేహాన్ని అచ్చంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఘటనపై అచ్చంపేట హాస్పిటల్ డాక్టర్ లను వివరణ కోరగా ఉదయం 7 గంటల సమయంలో కానిస్టేబుల్ తీసుకువచ్చిన డెడ్ బాడీని ఆసుపత్రిలోని మార్చురీలో ఉంచామని తెలిపారు. విద్యానగర్ కాలనీవాసులు తెలుపుతున్న సమాచారం మేరకు ప్రతిరోజు రాత్రి సమయంలో పాత డిపో గ్రౌండ్ లో ఆసుపత్రులకు సంబంధించిన వ్యర్థాలను చెత్తను ప్లాస్టిక్ డబ్బాలలో తీసుకువచ్చి పారేస్తున్నారని, ఈ పసకందును కూడా వారే పడేసి ఉంటారని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా రాత్రి సమయంలో గ్రౌండ్ పరిసర ప్రాంతాలలో



యువకులు మద్యం, గంజాయి వంటి మాదాక ద్రవ్యాలను సేవిస్తున్నట్లుగా తెలిపారు. ఇట్టి ఘటనపై పోలీస్ అధికారులు మరియు మున్సిపల్ అధికారులు చర్యలు చేపట్టాలని కాలనీవాసులు కోరారు.

# దేశాయిపేట్‌లో వింత ఘటన.. 108 వాహన డ్రైవర్‌తో ఇందిరమ్మ ఇల్లు ప్రారంభం..


ప్రజాదివాస్



బాన్సువాడ మండలంలోని దేశాయిపేట్ గ్రామంలో బుధవారం ఆసక్తికర ఘటన చోటుచేసుకుంది. గ్రామంలో నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లలో ఒక ఇంటిని ప్రారంభించే కార్యక్రమంలో స్థానిక నాయకులు 108 అంబులెన్స్ వాహనం నడిపే వ్యక్తితో గృహప్రవేశం నిర్వహించడం చర్చనీయాంశంగా మారింది. సాధారణంగా ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు లేదా ప్రభుత్వ అధికారులు ఇటువంటి కార్యక్రమాలను ప్రారంభించడం ఆనవాయితీగా ఉండగా, 108 వాహనం డ్రైవర్‌తో ప్రారంభించడంపై అక్కడ ఉన్న పలువురు నాయకులు, గ్రామస్తులు ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఈ విషయంపై కొందరు ప్రశ్నించగా, సదరు వ్యక్తి ఇందిరమ్మ కమిటీలో సభ్యుడిగా ఉన్నందున ఆయన చేతుల మీదుగా ప్రారంభింపజేసినట్లు నిర్వాహకులు వివరణ ఇచ్చినట్లు తెలిసింది.అయితే ఈ ఘటన గ్రామంలో చర్చకు దారితీసింది. కమిటీ సభ్యుడిగా ఉన్నప్పటికీ, ప్రజా సంక్షేమ పథకానికి సంబంధించిన కార్యక్రమంలో 108 వాహనం డ్రైవర్‌ను ఎంపిక చేయడం వెనుక ప్రత్యేక కారణాలు ఏమైనా ఉన్నాయా అనే అంశంపై గ్రామస్తులు ఆసక్తి వ్యక్తం చేస్తున్నారు. కాగా, ఈ కార్యక్రమానికి సంబంధించిన ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో ఈ విషయం స్థానికంగా హాట్ టాపిక్‌గా మారింది.

# పాల ప్యాకెట్ కోసం వస్తే పాడుపని.. 70 ఏళ్ల కామాంధుడికి 20 ఏళ్ల జైలు శిక్ష!

హైదరాబాద్/ ప్రజాదివాస్ జూన్ 03



హైదరాబాద్ సంతోష్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన పోక్సో (గూజూూ) కేసులో నిందితుడికి 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష విధిస్తూ ప్రత్యేక పోక్సో కోర్టు సంచలన తీర్పు వెలువరించింది. మైనర్ బాలికపై లైంగిక దాడికి పాల్పడిన 70 ఏళ్ల మహ్మద్ జమీరుద్దీన్‌ను దోషిగా తేల్చిన హైదరాబాద్‌లోని ౹××× అదనపు సెషన్స్ జడ్జి, పోక్సో ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి ఈ తీర్పును ప్రకటించారు. 2023 మే 11న గుల్షన్ ఇక్బాల్ కాలనీలోని తన అమ్మమ్మ ఇంటికి వచ్చిన ఓ మైనర్ బాలిక పాలు ప్యాకెట్ కొనుగోలు చేసేందుకు స్థానిక కిరాణా దుకాణానికి వెళ్లింది. ఈ సమయంలో దుకాణ యజమాని మహ్మద్ జమీరుద్దీన్ బాలికను లోపలికి పిలిచి లైంగిక దాడికి పాల్పడటంతో పాటు అశ్లీల వీడియోలు చూపిస్తూ బెదిరింపులకు గురిచేశాడు. బాధితురాలు ఇంటికి చేరుకుని జరిగిన విషయాన్ని కుటుంబ సభ్యులకు తెలియజేయడంతో వారు పోలీసులను ఆశ్రయించారు. ఈ ఘటనపై మొదట చాంద్రాయణగుట్ట పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు కాగా, అనంతరం అధికార పరిధి నిబంధనల ప్రకారం కేసును సంతోష్‌నగర్ పోలీస్ స్టేషన్‌కు బదిలీ చేశారు. అనంతరం పోలీసులు సమగ్ర దర్యాప్తు నిర్వహించి నిందితుడిపై చార్జిషీట్ దాఖలు చేశారు. విచారణ సందర్భంగా సమర్పించిన సాక్ష్యాధారాలను పరిశీలించిన కోర్టు.. ఐపీసీ సెక్షన్ 376(2)(ఐ)తో పాటు పోక్సో చట్టంలోని సెక్షన్ 3, 4 కింద నేరం రుజువైందని నిర్ధారించింది. సోమవారం జూన్ 01వ తేదీన కోర్టు తుది తీర్పు వెలువరించింది. దీంతో నిందితుడికి 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.5 వేల జరిమానా విధించింది. జరిమానా చెల్లించని పక్షంలో అదనంగా ఆరు నెలల సాధారణ జైలు శిక్ష అనుభవించాలని ఆదేశించింది.కేసును సమర్థవంతంగా దర్యాప్తు చేసిన అప్పటి ఇన్వెస్టిగేషన్ అధికారి, ప్రస్తుతం సైబర్ క్రైమ్ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్న పి. శివచంద్ర, అలాగే కోర్టులో బలమైన వాదనలు వినిపించిన అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్లు ఎ. రామ్ రెడ్డి, జె. రామకృష్ణల సేవలను హైదరాబాద్ పోలీస్ కమిషనర్ అభినందించారు. సాక్షులను సకాలంలో కోర్టులో హాజరుపరిచిన లీగల్ సపోర్ట్ అధికారులు, కోర్టు డ్యూటీ అధికారులు కూడా ప్రశంసలు అందుకున్నారు.

# సీపీఆర్ చేసి నిండు ప్రాణాన్ని కాపాడిన కోర్టు కానిస్టేబుల్ భాస్కర్.

**జిల్లా కోర్టు ఆవరణలో గుండె నొప్పితో కుప్పకూలిని వ్యక్తికి సిపిఆర్ చేసి ప్రాణాలు కాపాడిన కొనరావుపేట కోర్టు కానిస్టేబుల్ భాస్కర్.**

రాజన్న సిరిసిల్ల జిల్లా/ప్రజాదివాస్ జూన్ 03



కోర్టు కానిస్టేబుల్ భాస్కర్ ని అభినందించిన జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే.

ఈరోజు జిల్లా కోర్టు ఆవరణలో ఇల్లంతాకుంట మండలం కట్కూరు గ్రామానికి చెందిన వెంకటేశం కోర్టు కి హాజరు కాగా అకస్మాత్తుగా గుండె నొప్పితో కుప్పకులగా అక్కడే ఉన్న కొనరావుపేట పోలీస్ స్టేషన్ కోర్టు కానిస్టేబుల్ భాస్కర్ సకాలంలో స్పందించి సీపీఆర్ చేయడంతో బాధితుడు స్పృహలోకి రావడంతో పాటు ప్రాణాపాయం నుంచి బయటపడ్డాడు.కానిస్టేబుల్స్ చాకచక్యంగా వ్యవహరించడంతో వెంకటేశం ప్రాణాలతో బయటపడ్డారు. సీపీఆర్ చేసి వ్యక్తి ప్రాణాలు కాపాడిన కానిస్టేబుల్ లను నెటిజన్లు అభినందిస్తున్నారు.హార్ట్ ఎటాక్ వచ్చిన వారికి తక్షణం సాయపడేలా పోలీసులకు ఉన్నతాధికారులు ఇప్పించిన సీపీఆర్ శిక్షణ ఓ నిండు ప్రాణం నిలబెట్టింది.

# మామిడిపల్లిలో యువతి అదృశ్యం..

**కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన ఏఎస్ఐ తిరుమల బాబు..**

కోనరావుపేట మండలం/ ప్రజాదివాస్ జూన్ 03



యువతి ఆచూకీ తెలిస్తే కోనరావుపేట పోలీసులకు సమాచారం అందించాలి..కోనరావుపేట మండలం మామిడిపల్లి గ్రామానికి చెందిన పల్లి పావని (25) అనే యువతి అదృశ్యమైనట్లు ఏఎస్సై తిరుమలబాబు తెలిపారు.పోలీసుల కథనం ప్రకారం.. పావని సోమవారం మధ్యాహ్నం 3:30 గంటలకు సిరిసిల్ల వెళ్లి వస్తానని ఇంట్లో చెప్పి బయటకు వెళ్లింది. రాత్రయినా ఆమె తిరిగి రాకపోవడంతో ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు గాలింపు చేపట్టారు. ఫలితం లేకపోవడంతో ఆమె తండ్రి నరసయ్య పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ తిరుమల బాబు పేర్కొన్నారు. ఆచూకీ తెలిసిన వారు కోనరావుపేట పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

# మృత్యువు కుటుంబాలకు అండగా డా.పెసర్ విజయ్ చందర్ రెడ్డి

ప్రజాదివాస్



దామెర మండలం ల్యాదెళ్ల గ్రామానికి చెందిన సిందే శ్రీనివాస్--తిరుపతి తండ్రి సిందే బాపు రావు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన సందర్భంగా వారి దశదిన కర్మలో పాల్గొని,వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసిన బీజేపీ భద్రాది కొత్తగూడెం జిల్లా ఇంచార్జీ డా.పెసరు విజయచందర్ రెడ్డి,ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వేల్పుల రాజ్‌కుమార్ , ములక ప్రసాద్ , డెంగు నవీన్ , బూత్ అధ్యక్షులు అన్నబోయిన రోహిత్ , బత్తుల సుమంత్ , ననబోయిన శ్రీనివాస్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్.రాజా బి,సీతారాములుని మర్యాదపూర్వకంగా కలిసిన కందుకూరి నరేష్

ప్రజాదివాస్



బుధవారం ఎంప్లాయ్మెంట్ అండ్ ట్రైనింగ్ విభాగం రీజినల్ డిప్యూటీ డైరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన ఎస్.రాజాని,అలాగే హైదరాబాద్‌కు బదిలీపై వెళ్తున్న బి,సీతారాములుని మర్యాదపూర్వకంగా కలిసి బొకే,శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో టీ న్ స్ ఫ్ రాష్ట్ర అధ్యక్షులు పర్లపల్లి రవీందర్ లీగల్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు,మనోహర్ భూపాలపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జ్,మొక్కిరాల జనార్దన్ రావు పరకాల నియోజకవర్గ బాధ్యులు, కందుకూరి నరేష్ టీ న్ స్ ఫ్ విద్యార్థి నాయకులు దండుగుల అశోక్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ,ఎస్.రాజా తమ నూతన బాధ్యతల్లో విజయవంతంగా రాణించి యువతకు ఉపాధి, నైపుణ్యాభివృద్ధి రంగాల్లో మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు.అలాగే హైదరాబాద్‌కు,బదిలీపై వెళ్తున్న బి.సీతారాములు తమ సేవలను మరింత విస్తృతంగా అందించి ఉన్నత స్థానాలను అధిరోహించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ శుభాకాంక్షలు ,తెలిపారు.వీరిరువురూ ప్రజా సేవలో మరింత గుర్తింపు పొందాలని, వారి సేవలు యువతకు ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షిస్తూ అభినందనలు తెలియజేశారు.

## అశ్వారావుపేట నియోజకవర్గ ప్రజల శ్రేయస్సు కోసం దివ్య కళ్యాణం నిర్వహించిన ఎమ్మెల్యే జారె

ప్రజాదివాస్



భద్రాచలం అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పవిత్ర పుణ్యక్షేత్రమైన శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవాలయంలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం స్వామివారి దివ్య కళ్యాణ మహోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించి అశ్వారావుపేట నియోజకవర్గ ప్రజలంతా సుఖశాంతులు ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రత్యేక ప్రార్థనలు చేశారు ఈ క్రమంలో అర్చక స్వాములు వేదాశీర్వచనం అందజేసి స్వామివారి తీర్థప్రసాదాలు అందించారు

## తడి పొడి చెత్త బుట్టల పంపిణీ చేసిన ఎంపీడీవో శంకర్

- ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ ఓ సువర్ణ గ్రామ సర్పంచ్ బేకరి రాజు

ప్రజాదివాస్



ఆందోల్ నియోజకవర్గం లోని పుల్కల్ మండలం పుల్కల్ ఉమ్మడి మండల పరిధిలోని లింగంపల్లి గ్రామంలో బుధవారం నాడు గ్రామంలోని ప్రతి ఇంటికి తడి పొడి చెత్త బుట్టలను పంపిణీ చేశారు గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు తడి చెత్త పొడి చెత్త లను వేరువేరుగా వేసుకోనేందుకు ప్రతి ఒక్క కుటుంబానికి రెండు చెత్త బుట్టలను అందజేశారు దీంతో గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు ఈ కార్యక్రమంలో మండల ఎంపీడీవో శంకర్ ఎంపీ ఓ సువర్ణ గ్రామ సర్పంచ్ బేకరీ రాజు కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# మెడికల్ బోర్డు తక్షణమే నిర్వహించి కార్మిక కుటుంబాలను ఆదుకోవాలి

- టీబీజీకేఎస్ ముఖ్య ప్రధాన కార్యదర్శి కాపుకృష్ణ ఆధ్వర్యంలో సింగరేణి అధికారులకు మెమొరండాలు

ప్రజాదివాస్

సింగరేణి:తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఆధ్వర్యంలో కొత్తగూడెం, కార్పొరేట్ ఏరియాలలో అన్ని గనులు మేనేజర్లకు డిపార్ట్మెంట్స్ హెచ్ ఓ డి లకు మెమొరండాలు కాపుకృష్ణ టీబీజీకేఎస్ ముఖ్య ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో ఇవ్వడం జరిగింది వారి ద్వారా చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కి మెమొరాండం పంపాలని కోరడంజరిగింది. ఈ సందర్భంగా కాపు కృష్ణ మాట్లాడుతూ మెడికల్ బోర్డు తక్షణమే నిర్వహించి కార్మిక కుటుంబాలను ఆదుకోవాలి. కొత్త గనులను సాధిస్తూ,వాటిలో సింగరేణి ఉద్యోగులతో నడిపిస్తూ సంక్షేమ చర్యలు అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. మా మనవి ఏమనగా సింగరేణి బొగ్గు గని కార్మికులు దుమ్ము ధూళిలో పనిచేస్తూ తీవ్ర అనారోగ్యానికి గురవుతున్నారు. అనారోగ్య కారణాలుతో రోగాలతో) డ్యూటీలకు హాజరు కాకపోవడం వలన జీతం రాక, అప్పుల పాలవుతున్నారు. దేశంలోని ఇతర పరిశ్రమలకు భిన్నంగా బొగ్గు గని కార్మికులు పనిచేస్తారు. పని స్థలాలు కాలుష్యం, ప్రమాదాలతో కూడుకుని ఉన్న ప్రతి కార్మికులు తమ ప్రాణాల్నిపణంగా పెట్టి పని చేస్తున్నారు.తెలుగుదేశం పార్టీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేంద్రం లో కాంగ్రెస్ ప్రభుత్వాలు కుట్రపూరితంగా వారసత్వ ఉద్యోగాలను రద్దు చేసి, సింగరేణి కార్మిక కుటుంబాలకు తీరని ద్రోహం చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి, కెసిఆర్ తొలి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత, సాహసోపేతంగా తిరిగి కారుణ్య నియామకాల పేరిట కార్మికుడి వారసులకు ఉద్యోగాలను పునరుద్ధరించారు.గత అసెంబ్లీ, సింగరేణి గుర్తింపు ఎన్నికల సందర్భంగా ఇచ్చిన గ్యారంటీలను అమలు చేయకుండా కార్మికులను మోసగిస్తున్నారు. సింగరేణి కార్మికులకు ప్రతి నెలలో రెండు మెడికల్ బోర్డులు నిర్వహించి, అధిక సంఖ్యలో కారుణ్య ఉద్యోగాలు ఇస్తామని కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది. ఆచరణలో గడిచిన 15 నెలలుగా ఒక్క మెడికల్ బోర్డు నిర్వహించలేదువేలాది మంది కార్మికులు తమ వారసులకు ఉద్యోగాల కోసం కళ్ళల్లో వత్తులు వేసుకుని ఎదురుచూస్తున్నారు.రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క కారుణ్య నియామకాలలో అవినీతి జరిగిందని అసెంబ్లీలో ప్రకటించారు. ఇది అత్యంత కుట్రపూరితమైన చర్య. విజిలెన్స్ విచారణ పేరిట కార్మికులను వేధింపులకు, భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. దీన్ని అడ్డుకోవడంలో కోల్ బెల్ట్ ఎమ్మెల్యేలు, మంత్రులు, సింగరేణి గుర్తింపు, ప్రాతినిధ్య కార్మిక సంఘాలు ఘోరంగా విఫలమయ్యాయి. సింగరేణి సంస్థ పరిరక్షణకు, రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి యాజమాన్యం తక్షణమే తగు చర్యలు తీసుకోవాలని టీబీజీకేఎస్ డిమాండ్ చేస్తున్నారు .డిమాండ్లు ప్రతినెల రెండు మెడికల్ బోర్డులను నిరంతరాయంగా నిర్వహించాలనీ ఉద్యోగ నియామకాల కోసం ఎదురుచూస్తున్న వారికి తక్షణమే నియామక ఉత్తర్వులు ఇవ్వాలని విజిలెన్స్ మారుపేర్ల సమస్యను వెంటనే



పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చెల్లించవలసిన 54 వేల కోట్ల రూపాయల బకాయిలను తక్షణమే రాబట్టాలి.కార్మికులు పెర్క్ పైన చెల్లిస్తున్న ఇన్కమ్ టాక్స్ డబ్బులను యాజమాన్యం తిరిగి కార్మికులకు చెల్లించాలి.గైర్హాజర్ పేరిట కార్మికులను డిస్మిస్ చేయరాదు. కొందరికి జారి చేసిన డిస్మిస్ ఉత్తర్వులు ఉపసంహరించుకొని,కార్మికులను విధులకు అనుమతించాలి.కొత్త బొగ్గు గనుల కేటాయింపు కు కేంద్ర ప్రభుత్వం తో సంప్రదింపులు జరపాలి. ఉన్న గనులను సింగరేణి కార్మికులతో నడిపించాలి. ఈయొక్క కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ గడప రాజయ్య, కార్పొరేట్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ తుమ్మ శ్రీనివాస్, సెంట్రల్ కమిటీ మెంబర్లు కాగితపు విజయ్ కుమార్, బూర్గుల రవికుమార్, ఎంటెక్ మహేందర్, కంచర్ల శ్రీనివాస్, ఫిట్ సెక్రటరీలు బండారి రాజ్ కుమార్,నమిల్ల వెంకటేశ్వర్లు, రఘువీర్, ఆంజనేయులు, తిరుపతి,సూరజ్, సూర్యనారాయణ, జైపాల్, కుమార్, శ్రీకాంత్, చంద్రశేఖర్, రాజు, రాంబాబు,సంతోష్, రవి వర్మ, తదితరులు పాల్గొన్నారు.

# ఒంటరైన చిన్నారికి మేఘన్న అభయహస్తం అందజేత

ప్రజాదివాస్

అవ్వ,తాత ,తల్లి, తండ్రి మృతి చెందారు,తనను ఎవరు చేరదీస్తారు అన్న ఆ చిన్నారికి వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి నేనున్నానని భరోసా కల్పించారు.పెద్దమందడి మండలం దొడగుంటపల్లి గ్రామానికి చెందిన రేణుక దీర్ఘకాల వ్యాధితో బాధపడుతూ బుధవారం మృతి చెందింది.ముదిరాజ్ కుటుంబానికి చెందిన రేణుక తల్లిదండ్రులు చనిపోయారు,భర్త లేడు,తాను చనిపోతానని తెలిసి తన చిన్నారి కూతురు భవ్యశ్రీని కంటికి రెప్పలా కాపాడుకుంటూ 5వ తరగతి వరకు చదివించింది గత కొంతకాలంగా ఆరోగ్యం



సహకరించకపోవడంతో ఇంట్లోనే ఉండేది.మంగళవారం రాత్రి అనుకోకుండా ఆమె ఆరోగ్య పరిస్థితి విషమించింది ఆసుపత్రికి తీసుకువెళ్లిన ఫలితం లేకపోయింది.మృతి చెందడంతో ఆమె తరపు బంధువులు ఆసుపత్రి నుంచి మృతదేహాన్ని ఇంటికి తీసుకువచ్చారు.తనకున్న ఒకే ఒక ఆధారం తన తల్లి చనిపోవడంతో ఆ చిన్నారి హృదయ వేదనతో ఏడ్చిన ఏడుపులు చూపరులను సైతం కన్నీళ్లు పెట్టించాయి.రేణుక మృతదేహాన్ని ఖననం చేసేందుకు కూడా ఆర్థిక స్తోమత లేకపోవడంతో గ్రామస్తులు చందాలు వేసుకుని ఆమె దహన సంస్కారాలకు తోడ్పాటు అందించారు.విషయం తెలుసుకున్న వనపర్తి శాసనసభ్యులు తీవ్ర మనోవేదనకు గురై తక్షణ సహాయంగా 5000 రూపాయలు అందించారు.చిన్నారికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఆమె చదువును,బాగోగులను సైతం చూస్తానని అధైర్యం వద్దని ఎమ్మెల్యే భరోసా కల్పించారు

# జిల్లా మహిళ సమాఖ్య పెట్రోల్ బంక్ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన డా.కడియం కావ్య

- వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డా.కడియం కావ్య

ప్రజాదివాస్



హనుమకొండ జిల్లా మడికొండలోని మహిళా ప్రాంగణంలో డీఆర్‌డీఏ, సొసైటీ ఫర్ ఎలిమినేషన్ ఆఫ్ రూరల్ పావర్టీ (సెర్ప్) ఆధ్వర్యంలో మహిళా సంఘాల సాధికారతకు తోడ్పాటుగా 1 కోటి 50 లక్షల తో నిర్మించనున్న జిల్లా మహిళ సమాఖ్య పెట్రోల్ బంక్ నిర్మాణానికి స్థానిక శాసన సభ్యులు కె.ఆర్ నాగరాజు తో కలిసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ మహిళల ఆర్థిక సాధికారతే సమాజ అభివృద్ధికి బలమైన పునాదని అన్నారు.మహిళల అభ్యున్నతే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ల ద్వారా మహిళలను లబ్ధిదారులుగా మాత్రమే కాకుండా యజమానులుగా,స్వయం ఉపాధి అవకాశాలను సృష్టించుకునే స్థాయికి తీసుకెళ్తోందన్నారు. మహిళలకు అవకాశం కల్పిస్తే వారు ఏ రంగంలోనైనా అద్భుత విజయాలు సాధించగలరని, ఇంటిని చక్కదిద్దే మహిళకు అవకాశం ఇస్తే వ్యాపారం, పరిశ్రమ,వ్యవసాయం, సేవా రంగం ఇలా అన్ని రంగాల్లోనూ తన ప్రతిభను చాటగలరని పేర్కొన్నారు.

## ముత్తగూడెం రింగ్ సెంటర్లో తప్పిన పెను ప్రమాదం

ప్రజాదివాస్

పెనుబల్లి మండలం ముత్తగూడెం గ్రామం రింగ్ సెంటర్ నందు తిరువూరు నుండి కల్లూరు వైపు వెళ్తున్న టాటా ఏసీ ట్రాలీ అదుపు తప్పి టాటా ఏసీ ట్రాలీ ట్రక్కు ఊడి బోల్తా కొట్టింది ఆ సమయంలో రింగు సెంటర్ నందు ఎవరూ లేకపోవడంతో తప్పిన పెను ప్రమాదం



# జనసేన పోటీతో కాంగ్రెస్‌కు నష్టం లేదు

**- సుతారి లక్ష్మన్ బాబు, మంధేన వెంకటేష్**
**- ప్రజా మద్దతుతో మరోసారి కాంగ్రెస్ ప్రభుత్వమే**



ప్రజాదివాస్
పవన్ కళ్యాణ్ నేతృత్వంలోని జనసేన పార్టీ తెలంగాణలో ఒంటరిగా పోటీ చేసినా, ఇతర పార్టీలతో కలిసి ఎన్నికల బరిలోకి దిగినా కాంగ్రెస్ పార్టీ విజయావకాశాలపై ఎలాంటి ప్రభావం ఉండదని కాంగ్రెస్ పార్టీ వెనుకబడిన తరగతుల విభాగం రాష్ట్ర నాయకుడు సుతారి లక్ష్మన్ బాబు, పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మంధేన వెంకటేష్ అన్నారు.రానున్న శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలను గెలుచుకుని వరుసగా రెండోసారి అధికారంలోకి రావడం ఖాయమని వారు విశ్వాసం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజల నుంచి విశేష ఆదరణ లభిస్తోందని తెలిపారు.హామీల అమలుతో ప్రజల్లో విశ్వాసం ముఖ్యమంత్రి ఏ . రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన సాగిస్తోందని పేర్కొన్నారు. పరిశ్రమలు, సమాచార సాంకేతిక శాఖలు మరియు శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిల్లా శ్రీధర్ బాబు సహా మంత్రివర్గ సభ్యులు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను క్రమంగా అమలు చేస్తున్నారని తెలిపారు.మాటకు కట్టుబడి ఉండే పార్టీగా కాంగ్రెస్ ప్రజల విశ్వాసాన్ని సంపాదించుకుంటోందని, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు.సంక్షేమ పథకాలతో ప్రజలకు లబ్ధి తెల్ల రేషన్ కార్డుదారులకు నాణ్యమైన సన్నబియ్యం పంపిణీ, గృహావసరాల కోసం నెలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ పథకం ద్వారా రూ.10 లక్షల వరకు వైద్య సహాయం, ఇందిరమ్మ గృహాల మంజూరు, రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం, ప్రభుత్వ ఉద్యోగ ఖాళీల భర్తీకి వరుస నోటిఫికేషన్ల జారీ, రైతులకు రుణమాఫీ వంటి పథకాలు ప్రజలకు ప్రత్యక్షంగా ప్రయోజనం చేకూరుస్తున్నాయని వివరించారు.ఈ కార్యక్రమాల వల్ల పేద, మధ్యతరగతి కుటుంబాలకు గణనీయమైన మేలు జరుగుతోందని, ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడుతున్నాయని తెలిపారు.ప్రతిపక్ష వైఫల్యాలపై విమర్శలు గత పదేళ్ల పాలనలో బీఆర్ఎస్ నాయకత్వం ప్రజల ఆశయాలను పూర్తిగా నెరవేర్చలేకపోయిందని, కుటుంబ పాలన కారణంగా ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొందని విమర్శించారు. ప్రస్తుతం ప్రతిపక్షంగా కూడా ఆ పార్టీ తన బాధ్యతలను సమర్థంగా నిర్వర్తించలేకపోతోందని అన్నారు.అధికారం కోల్పోయిన నిరాశతో కాంగ్రెస్ ప్రభుత్వంపై నిరాధార ఆరోపణలు చేస్తూ ప్రజల్లో విశ్వసనీయత కోల్పోతోందని పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ ప్రభుత్వానికి ప్రజల మద్దతు మరింత పెరిగేలా కృషి చేస్తున్నారని తెలిపారు. రానున్న రోజుల్లో మరిన్ని సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేయడం ద్వారా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభావం మరింత బలపడుతుందని, ఎన్నికలు ఎప్పుడొచ్చినా విజయం కాంగ్రెస్ పార్టీదేనని సుతారి లక్ష్మన్ బాబు, మంధేన వెంకటేష్ స్పష్టం చేశారు.

# నిజాయితీ చాటుకున్న నందిగామ ట్రాఫిక్ పోలీసులు

**పోగొట్టుకున్న పర్సును మహిళకు అందజేత**
**ట్రాఫిక్ పోలీస్ కోటేశ్వరావును అభినందించిన ఎస్సై నరేష్**

ప్రజాదివాస్
పోలీసులు అంటే భద్రతతో పాటు నిజాయితీకి మారుపేరని నందిగామ ట్రాఫిక్ పోలీసులు మరోసారి నిరూపించారు బస్సులో దొరికిన పర్సును సకాలంలో స్పందించి బాధిత మహిళకు అందజేసి మానవత్వం చాటుకున్నారు నందిగామ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌కు చెందిన కానిస్టేబుళు కోటేశ్వరరావు రవితేజ శివరామకృష్ణ విజయవాడ బందోబస్తు నిమిత్తం వెళ్తుండగా బస్సులో ఒక పర్సు దొరికింది బందోబస్తు విధులు పూర్తి చేసుకుని తిరిగి నందిగామకు వచ్చిన అనంతరం జరిగిన విషయాన్ని ట్రాఫిక్ ఎస్ఐ నరేష్ కు తెలిపారు ఆ పర్సులో రూ.6000 నగదు విలువైన డాక్యుమెంట్లు ఆధార్ కార్డు ఉన్నాయి ఆధార్ కార్డులోని వివరాల ఆధారంగా పోలీసులు బాధితురాలికి ఫోన్ చేశారు
బాధితురాలి వివరాల్లోకి వెళితే విజయవాడకు చెందిన విజయభారతి అనే మహిళ జగ్గయ్యపేట నుండి విజయవాడ వెళ్లేందుకు బస్సు ఎక్కింది నందిగామలో ఒక పని నిమిత్తం బస్సు దిగిన కొంతసేపటికి పర్సు లేదని గుర్తించింది ఇక దొరకదని భావించి బాధతో ఇంటికి వెళ్లిపోయింది
నందిగామ ట్రాఫిక్ ఎస్సై నరేష్ నుంచి ఫోన్ రావడంతో ఆమె ఆనందం వ్యక్తం చేసింది నందిగామ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌కు వచ్చి తన పర్సును తీసుకుంది నందిగామ ట్రాఫిక్ పోలీసుల నిజాయితీ అంకితభావం పట్ల ఆమె కృతజ్ఞతలు తెలిపింది.ట్రాఫిక్ ఎస్ఐ నరేష్ నిజాయితీగా వ్యవహరించిన కానిస్టేబుళ్లు కోటేశ్వరరావు ను మరియు రవితేజ శివరామకృష్ణలను ప్రత్యేకంగా అభినందించారుఫోటో రైట్ అప్ పోగొట్టుకున్న పర్సును బాధిత మహిళ విజయభారతికి అందజేస్తున్న ట్రాఫిక్ ఎస్ఐ నరేష్ సిబ్బ



# డేవిడ్ రెడ్డి సినిమా టైటిల్ తొలగించాలి...

**హైందవ రెడ్డి సేన కరీంనగర్ జిల్లా అధ్యక్షులు రావుల కిరణ్ రెడ్డి**

ప్రజాదివాస్
" డేవిడ్ రెడ్డి" తో పెట్టిన సినిమా టైటిల్ ను తొలగించాలని హైందవ రెడ్డి సేన కరీంనగర్ జిల్లా అధ్యక్షులు రావుల కిరణ్ రెడ్డి డిమాండ్ చేశారు .రెడ్డి సమాజాన్ని కించపరచే, మతపరమైన ప్రచారం చేసే విధంగా రూపొందుతున్న "డేవిడ్ రెడ్డి" అనే సినిమా టైటిల్‌ను తక్షణం తొలగించకపోతే హైందవ రెడ్డి సేన ఆధ్వర్యంలో ఈ సినిమాని అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ సినిమా టైటిల్ ద్వారా రెడ్డి సమాజం క్రైస్తవ మతంలోకి మారిందని, స్వాతంత్ర్య పూర్వకాలంలో రెడ్ల నుంచి మతం మారిన వారు స్వాతంత్ర్య సమరయోధులుగా చిత్రీకరించి, ఒక కల్పిత పాత్రను సృష్టించి క్రైస్తవ మత వ్యాప్తిని ప్రోత్సహించడానికి ఈ చిత్రాన్ని ఓ అస్త్రంగా ,ఒక పనిముట్టుగా ఉపయోగించాలని ఉద్దేశంతో ఉన్నట్టు స్పష్టమవుతుందన్నారు. . ఇలాంటి ప్రయత్నాల వల్ల రెడ్డి సమాజం యొక్క గౌరవాన్ని, సాంస్కృతిక వారసత్వాన్ని బలంగా గాయపడే ప్రమాదం ఉందన్నారు. ఈ విషయం హైందవ రెడ్డి సేన రెడ్డి సమాజం యొక్క ఆత్మగౌరవాన్ని, హిందూ సంస్కృతిని ఎలాంటి బాహ్య శక్తుల నుంచైనా కాపాడటానికి కట్టుబడి



ఉందన్నారు.. సంబంధిత అధికారులు తక్షణం స్పందించి, సినిమా టైటిల్‌ను తోలగించి, రెడ్డి సమాజం భావనలను గౌరవించాలని హైందవ రెడ్డి సేన డిమాండ్ చేస్తుందన్నారు.

# కొత్తపల్లిలో త్రాగునీటి సరఫరా పనులు దగ్గరుండి పర్యవేక్షించిన సర్పంచ్ భూపల్లీ రాజయ్య

ప్రజాదివాస్
జగిత్యాల జిల్లా వెలగటూరు మండలం స్తంభంపల్లి గ్రామపంచాయతీ మధిర గ్రామం కొత్తపల్లి గ్రామంలో త్రాగు నీరు సరఫరా కోసం గ్రామస్తులు ఇబ్బంది పడుతున్నారని తెలుసుకున్న సర్పంచ్ భూపలి రాజయ్య వెంటనే స్పందించి (వేసవికాలం దృశ్య ) గ్రామ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఉండదని తక్షణమే నూతన గేట్ వాల్



ఏర్పాటు చేసి గ్రామస్తులకు త్రాగునీరు అందించారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ యాగండ్ల గంగయ్య వార్డు సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు

# గండేపల్లి గ్రామం లో 878 మంది రైతులకు భూ హక్కుల పాస్ పుస్తకాల పంపిణీ

**- రైతు బాగుంటేనే సమాజం బాగుంటుంది నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య**

ప్రజాదివాస్
కంచికచర్ల మండలం గండేపల్లి గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో రీసర్వే ప్రక్రియ అనంతరం 878 మంది రైతులకు మంజూరైన ప్రభుత్వ రాజముద్రతో కూడిన భూ పాస్ పుస్తకాలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అధికారులు కూటమి నాయకులతో కలిసి రైతులకు అందజేశారుఈ సందర్భంగా ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతు పక్షపాత ప్రభుత్వమని రైతుల సంక్షేమం మరియు భూ హక్కుల పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు రైతన్న బాగుంటేనే సమాజం బాగుంటుందని రైతు ఆరు కాలం



కష్టపడి తన చెమటను చిందిస్తేనే ప్రతి ఇంటికి పట్టెడు అన్నం అందుతుందని పేర్కొన్నారు రీసర్వే ప్రక్రియ ద్వారా భూ యాజమాన్యానికి సంబంధించిన సమస్యలను పరిష్కరించి రైతులకు స్పష్టమైన హక్కులు కల్పించడంలో ప్రభుత్వం విజయవంతమైందని ఆమె అన్నారు రైతుల భూములకు పూర్తి భద్రత కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని స్పష్టం చేశారు పాస్ పుస్తకాలు అందుకున్న రైతులు ఆనందం వ్యక్తం చేస్తూ పారదర్శకంగా రీసర్వే నిర్వహించి తక్కువ సమయంలో పాస్ పుస్తకాలను అందించిన కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు కూటమి ప్రభుత్వ పరిపాలనా దక్షతకు ఈ కార్యక్రమం నిదర్శనమని వారు అభిప్రాయపడ్డారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీల రాష్ట్ర ఉపాధ్యక్షులు కోగంటి వెంకట సత్యనారాయణ బాబు సంబంధిత శాఖల అధికారులు ప్రజాప్రతినిధులు కూటమి నాయకులు రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# టింబర్ డిపో బాధితుని ఆదుకుంటాం

**- దేవాదాయ అటవీ శాఖ మంత్రి కొండ సురేఖ**

ప్రజాదివాస్



విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో టింబర్ డిపోకు నిప్పంటుకొని నష్టపోయిన మహమ్మద్ బాబుమియా ను ఆదుకుంటామని దేవాదాయ అటవీ శాఖ మంత్రి కొండ సురేఖ భరోసా ఇచ్చారు. బుధవారం సాయంత్రం హనుమకొండ లోని మంత్రి నివాసంలో ఆత్మకూరు మండలం గుడంపాడు చెందిన మహమ్మద్ బాబు మియా కలిసి టింబర్ డిపోకు నిప్పంటుకున్న విషయం నష్టపోయిన వివరాలను మంత్రి కొండ సురేఖకు తెలియజేశారు వెంటనే స్పందించిన మంత్రి కొండ సురేఖ అన్ని విధాల ఆదుకుంటామని భరోసా ఇచ్చారు.

# -పాల్వంచ సొసైటీ అధ్యక్షులు, డీసీఎంస్ మాజీ చైర్మన్ కొత్వాల

**- సొసైటీ ద్వారా జిలుగులు పంపిణి ప్రారంభించిన కొత్వాల**

ప్రజాదివాస్
రైతుల సేవే సొసైటీ పాలకవర్గం లక్ష్యం అని పాల్వంచ సొసైటీ అధ్యక్షులు, రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. బుధవారం పాల్వంచ కోఆపరేటివ్ సొసైటీ ద్వారా జిలుగులు (పచ్చిరొట్ట) విత్తనాల పంపిణిని కొత్వాల ప్రారంభించారు ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ సొసైటీ ద్వారా 10 టన్నుల జిలుగులు పంపిణి చేయనున్నామన్నారు. జిలుగులుపై 50% సబ్సిడీతో 30 ఖ+ల బస్తా 2,452.75 రూపాయలకు పంపిణి చేస్తారన్నారు. రెండున్నర ఎకరాలకు (హెక్టారుకు) 1 బస్తా ఇవ్వనున్నామని, రైతులు పట్టాదారు పాస్ బుక్ ద్వారా వ్యవసాయ శాఖా ద్వారా కూపన్ తీసుకోవాలని అన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ కాంపెల్లి కనకేష్, డైరెక్టర్లు బుడగం



రామ మోహనరావు, కనగాల నారాయణరావు, చౌగాని పాపారావు, సామా జనార్ధన రెడ్డి, జరబన సీతారాంబాబు, భూక్యా కిషన్, సీఈఓ జి లక్ష్మీనారాయణ, రైతులు తదితరులు పాల్గొన్నారు.